


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 93, పేజీలు - 08
గురువారం, జూలై 1, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## రేవంత్ నన్నే ఎందుకు టార్గెట్ చేశారో

**- మీడియా ముందు సబిత కంటతడి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తనను ఉద్దేశించి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డికి మహిళలంటే గౌరవం లేదని ధ్వజమెత్తారు. ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందిన తర్వాత తెలంగాణ అసెంబ్లీ గురువారానికి వాయిదా 6లో

## పాత్రికేయులు రాజకీయల్లోకి రావలసిందే 8లో

# అక్కలను నమ్మొద్దు

**- కేటీఆర్‌కు రేవంత్ సూచన**

- సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆరోపణలు
- బావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్న సబితా ఇంద్రారెడ్డి
- రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం

తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీ వేడీగా జరుగుతున్నాయి. అధికార ప్రతిపక్ష నేతల మధ్య విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో.. మాజీ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు సబిత. చర్చలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మాటల యుద్ధం నడుస్తున్న క్రమంలో రేవంత్ రెడ్డి పరోక్షంగా సబితా ఇంద్రారెడ్డిపై విమర్శలు చేశారు. కేటీఆర్ మీ వెనుక ఉన్న అక్కల మాటలు వింటే జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవల్సి వస్తుందంటూ సబితా ఇంద్రారెడ్డిని దృష్టిలో పెట్టుకుని ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు సభలో ఒక్కసారిగా దుమారం రేపాయి.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ కాకా రేపాయి. కేటీఆర్‌కు సబితా ఇంద్రారెడ్డి ప్రాంప్టింగ్ చేస్తుంటే రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. వెనుక నుంచి మాటలు చెప్పే అక్కలను నమ్మితే కష్టమని రేవంత్ అన్నారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. పద్దులపై చర్చల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ హామీలు అమలు చేయకపోతే కచ్చితంగా తెలంగాణ ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. తన ప్రసంగం ముంగింపు టైంలో కళాజీ వ్యాఖ్యలను గుర్తు చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలు సభకే రావడం లేదని ఇంకా తాము చేస్తున్న అభివృద్ధి పనులకు ఎక్కడ వస్తారని ఎద్దేవా చేశారు. ఇంతలో సబితా ఇంద్రారెడ్డి ఏదో కామెంట్ చేస్తే వెనకాల ఉంటే అక్కలు ఇక్కడ ఉండి చెప్పి చెప్పి ముంచే అక్కడకు తేలారని ఆ అక్కల మాటలు విన్నారనుకో జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవాల్సి వస్తుందని విమర్శించారు. మైనార్టీకి మంత్రిపదవి ఇవ్వలేదన్న కేటీఆర్ మొదటి విడత బీఆర్ఎస్ 6లో

## ప్రధాని మోదీపై కాంగ్రెస్ ప్రివిలేజ్ మోషన్

- పార్లమెంటును కుదిపేసిన ప్రధాని మోదీ ట్వీట్
- మోదీ ట్వీట్ పై కాంగ్రెస్ ఫిర్యాదు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంగళవారం సభలో ఈ విషయంలో వివాదం సద్దుమణగడానికి బదులు అంతకంతకూ పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. మంగళవారం నాటి లోక్‌సభ కార్యక్రమాల నుంచి బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ వీడియోను షేర్ చేసినందుకు ప్రధాని మోదీపై కాంగ్రెస్ పార్టీ బుధవారం ప్రివిలేజ్ మోషన్ ను ప్రవేశపెట్టింది. రాహుల్‌గాంధీపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ ప్రధాని మోదీ పై ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు ప్రధాని మోదీపై ప్రత్యేకాధికారాల ఉల్లంఘన ఫిర్యాదు(ప్రివిలేజ్ మోషన్)ను సమర్పించినట్లు పార్టీ వర్గాలు మీడియాకు తెలిపాయి. అనురాగ్ ఠాకూర్ 6లో

## 5 కొత్త పాలసీలు, 4 చోట్ల కొత్త క్లస్టర్లు

**- చంద్రబాబు ఆదేశాలు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, తీసుకురావాల్సిన కొత్త పాలసీలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమయంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోగా...తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోయారని సీఎం అన్నారు. పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టడం, రాజకీయ వేధింపులకు గురిచేయడంతో చాలా కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయని కొత్త కంపెనీలు కూడా రాలేదని సీఎం 6లో



## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం నాల్గవ గవర్నర్‌గా జిష్ణు దేవ్వర్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు రాజ్భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే కొత్త గవర్నర్‌తో ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ వేడుకకు రాష్ట్ర సీఎం రేవంత్రెడ్డి, రాష్ట్ర మంత్రుల బృందం, సీఎస్ శాంతి కుమారి, 6లో

## రూటు మార్చిన జగన్

**- తాడేపల్లికి క్యూ కట్టిన అభిమానులు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి జగన్ లో మార్పు కనిపిస్తోంది. ఎన్నికల్లో పరాజయం తరువాత పొరపాట్లను సరిదిద్దుకొనే ప్రయత్నం మొదలైంది. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజలు, పార్టీ కేడర్ తో కలిసి ప్రయాణం చేసిన జగన్ 2019లో ముఖ్యమంత్రి అయ్యారు. సీఎం అయిన తరువాత ప్రజలకు పార్టీ కేడర్ కు దూరమయ్యారు. ఎమ్మెల్యేలు సైతం సీఎం ను కలవలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఫలితాల తరువాత తిరిగి సాధారణ ప్రజలు పార్టీ కేడర్ కు జగన్ అందుబాటులోకి వచ్చారు.



**జగన్‌లో మార్పు**

ముఖ్యమంత్రిగా జగన్ ఉన్న సమయంలో సాధారణ ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాదర్బార్ నిర్వహించాలనే ప్రతిపాదన పలు మార్లు ప్రస్తావనకు వచ్చింది. వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో ప్రతీ 6లో

## జీవిత, ప్రమాద బీమాపై జీఎస్టీ ఎత్తేయండి

**- నిర్మలా సీతారామన్‌కు గడ్కరీ రిక్వెస్ట్** 6లో




## భట్టి సీఎం అవ్వాలి



**- అసెంబ్లీలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు**

- రుణమాఫీకి పెద్ద మొత్తంలో ఒకేసారి డబ్బులు తేవడం కష్టమని తెలుసునన్న కేటీఆర్
- రాష్ట్రం దివాలా తీసిందని చెప్పుకుంటే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్న
- మీరు నిద్రలేని రాత్రులు గడిపి, మాకూ నిద్రలేకుండా చేస్తున్నారని చురక
- కాంగ్రెస్‌కు కేసీఆర్ ఫోబియా పట్టుకుందని విమర్శ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీలో కేటీఆర్ కీలక వ్యాక్యలు చేశారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క భవిష్యత్‌లో సీఎం కుర్చీలోకి వెళ్లాలని మనసారా కోరుకుంటున్నట్టు చెప్పారు. 6లో

## చిన్నారిపై హత్యాచారం కేసు

**- దోషికి మరణశిక్ష**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లా నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హత్యాచారం కేసు విషయంలో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2021లో రంగారెడ్డి కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ దోషి దినేష్ కుమార్ కు హైకోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. 2017లో నార్సింగిలో నాలుగున్నరేళ్ల బాలికపై జరిగిన అత్యాచారం, హత్య కేసులో దోషికి కోర్టు మరణశిక్ష విధించింది. ఆ చిన్నారిపై సెంట్రింగ్ కార్మికుడు దినేశ్ కుమార్ అనే వ్యక్తి దారుణానికి 6లో

## నన్ను ఒంటరి చేసి అక్క అన్యాయం చేసింది



**- చిట్‌చాట్‌లో రేవంత్ ఆసక్తికర విషయాలు**

- బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖలపై రేవంత్ స్పందన
- తాను అన్ పార్లమెంటరీ భాషేమీ వాడలేదని క్లారిటీ
- ఆమె వ్యక్తిగతంగా మాట్లాడినందుకే తాను మిగతాది పూర్తి చేశానని స్పష్టం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బుధవారం నాడు తెలంగాణ అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ బయట మీడియాతో చిట్ చాట్ చేశారు. మోసం అనే పదానికి ప్రత్యామ్నాయంగా సబితక్క అని భట్టి క్లియర్ గా చెప్పారని అన్నారు. దానికి మించిన సమాధానం ఏముంటుందని మాట్లాడారు. సునీత లక్ష్మారెడ్డి కోసం ప్రచారం చేస్తే తనపై గతంలో రెండు కేసులు నమోదు అయ్యాయని గుర్తు చేసుకున్నారు. కౌడిపల్లి, నర్సాపూర్ లో తనపై రెండు 6లో



## ఏపీలో 96 మంది డీఎస్పీల బదిలీ

**- 57 మందికి దక్కని పోస్టింగులు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీసు శాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. ఇంతకు ముందు అన్ని జిల్లాల ఎస్పీల్ని మార్చిన ప్రభుత్వం తాజాగా డీఎస్పీలను పెద్ద ఎత్తున బ దిలీ చేసింది. ఏకంగా 96 మంది డీఎస్పీల్ని బదిలీ చేశారు. అందులో 57 మందికి పోస్టింగులు దక్కలేదు. వారిని డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించారు.

**వైసీపీత సన్నిహితంగా వ్యవహరించే వారిని పక్కన పెట్టిన ప్రభుత్వం**

ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లలో 6లో

## కవితకు మళ్లీ నిరాశే



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. రౌస్ అవెన్యూ కోర్టులో ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరోసారి పొడిగించారు. ఆగస్టు 9 వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఇదే కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాలకు కూడా కోర్టు జ్యుడీషియల్ కస్టడీ పొడగించింది. 6లో

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) జిల్లా ఎస్పీ .ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ మాచవరం నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించగా సైబర్ క్రైమ్ డీస్పీ శ్రీ. సుభాష్ చంద్ర బోస్ మెదక్ రూరల్ ఏఎస్ఐ శివకుమార్ మెదక్ జిల్లా కళా బృందం సిబ్బందితో కలిసి నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గంజాయి నివారణ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ డీస్పీ శ్రీ. సుభాష్ చంద్ర బోస్ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీస్పీ శ్రీ. సుభాష్ చంద్ర బోస్ ఎంఈఓ నీలకంఠ , హెడ్ కానిస్టేబుల్ సురేందర్ , శివకుమార్ కళా బృందం సిబ్బంది మరియు స్కూల్ యాజమాన్యం 320 విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి ఎఫ్ ఐ ఆర్ లను నిష్పక్షపాతంగా నమోదు చేయాలి డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలి జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి చేగుంట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు. అనంతరం స్టేషన్లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందులో బాగంగా పోలీస్ స్టేషణకి వచ్చిన ఎస్. పి కి చేగుంట పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీ. బాలరాజు ప మొక్క ను ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ ఐ ఆర్ ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని రిసెప్షన్ డ్యూటీస్ లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ స్టేషన్ వస్తే న్యాయం చేకూరుతుంది అనే విధంగా పని చేయాలనీ తెలియచేసారు.నేర పరిశోధనలో ఇన్వెస్టిగేటివ్ అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియ చేయాలనీ భాధిత వ్యక్తులు ఫిర్యాదు నిమిత్తం పోలీస్ స్టేషన్ వస్తే వారి సమస్యను విని వారికి న్యాయం చేస్తాం అనే నమ్మకం కలిగేలా ప్రవర్తించాలని ఎస్పీ తెలియజేశారు.పోలీస్ స్టేషన్ ఆవరనలో గల నమోదు కాబడని మరియు వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని పోలీస్ ఉద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని క్రమ శిక్షణ తో ఉద్యోగం చేయాలనీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పీ శ్రీ. వెంకట రెడ్డి ,రామాయంపేట సిఐ శ్రీ. వెంకట రాజా గౌడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడ్డ భాగ్యరాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )7 వేల కోట్లు 2 వ విడత రైతు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు ధన్యవాదాలు రాష్ట్రంలోని రైతులకు 2 వ విడతగా 7 వేల కోట్లు రైతు రుణమాఫీ చేస్తున్న తెలంగాణ రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు 2వ విడతలో రూ. లక్ష నుండి 1. 50 లక్షల మధ్య రుణాలు మాఫీ కానున్నాయని అన్నారు దీంతో ఆరున్నర లక్షల మంది రైతులకు లబ్ధి చేరుతుందని తెలిపారు తెలంగాణ రైతాంగానికి 2వ విడత రుణమాఫీ చేస్తున్న ఆర్థిక శాఖ మాత్యులు బట్టి విక్రమార్క కి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి తెలంగాణ రైతన్నల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోనే ప్రజా ప్రభుత్వానికి రైతులు అండగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు భాగ్యరాజ్ విజ్ఞప్తి చేశారు.

# మంచని ఉస్మాన్పురలో సైనాజు కు ఆర్థిక సాయం అందజేత.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలో కురుస్తున్న వర్షాలకు మంథని మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డు ఉస్మాన్ పుర లోని శైనాజ్ గారి ఇల్లు కూలిపోగా మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ సీపతి బానయ్య ఆధ్వర్యంలో కౌన్సిలర్ల బృందం సందర్శించి కూలిన ఇంటిని పరిశీలించి, ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం స్థానిక తహసీల్దార్ రాజయ్య దృష్టికి తీసుకొని వెళ్లి భాదితురాలికి తక్షణ సహాయం కింద మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వి. కె. రవి, కొట్టె పద్మ - రమేష్, వేముల లక్ష్మి -సమ్మయ్య, నక్క నాగేంద్ర -శంకర్, స్థానిక మాజీ వార్డు సభ్యులు ఇనుముల సతీష్, కాంగ్రెస్ నాయకులు ఎం. డి. వలీ,ఎం. డి. మహబూబ్, ఎం. డి. అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ టాలెంట్ స్కూల్లో ఘనంగా మ్యాథ్స్ డే




కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ కేంద్రంలో గల రాయల్ టాలెంట్ స్కూల్లో బుధవారం మ్యాథమెటిక్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రం మన నిత్య జీవితంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ఉదయం నుంచి రాత్రి వరకు మనం చేసే ఎన్నో కార్యక్రమాలు గణితంతో ముడిపడి ఉంటాయన్నారు. గత కొన్నేళ్లుగా నిజాంపేట్లో తక్కువ ఫీజులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న రాయల్ టాలెంట్ స్కూల్ యాజమాన్యంను దాసి నాగరాజు అభినందించారు. ఈ పాఠశాలలో ఆడుతూ పాడుతూ పిల్లలకు బోధించే విద్యా విధానం (క్రీడో సొల్యూషన్స్) చాలా బాగుందని, ప్రతీ ఒక్క విద్యార్థి మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, రాబోయే కాలంలో సమాజాన్ని ప్రభావితం చేసే విధంగా గొప్ప వ్యక్తులుగా ఎదగాలని, ప్రభుత్వ వ్యవస్థల్లో పనిచేయాలని డాక్టర్ దాసి నాగరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. జోసఫ్, స్కూల్ ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి, వైస్ ప్రిన్సిపల్ పర్వీన్, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంథనిలో మున్సిపల్ కమిషనర్ ఉన్నట్టా ? అసలు లేనట్టా?



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ అభివృద్ధి కోసం సుందరీకరణ కోసం రాష్ట్ర మంత్రి, మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అహర్నిశలు కృషి చేస్తూ. జిల్లా కలెక్టర్ తో సహా ఉన్నతాధికారులను ఉరికిస్తూ ప్రణాళికలు చేస్తుంటే మరోవైపు పట్టణ అభివృద్ధి పట్ల.ప్రజా సమస్యల పట్ల శ్రద్ధ చూపాల్సిన మంథని మున్సిపల్ యంత్రాంగం మొద్దు నిద్రలో ఉంది. స్థానిక అంబేద్కర్ చౌక్ లో రోజు వేలాది మంది ప్రజలు. వందలాది వాహనాలు తిరిగే చోట కొన్ని రోజులుగా నీటి పైపు లైన్ లీక్ అయి.పెద్ద ఎత్తున నీరు వృధాగా పోతున్న.లక్షలాది రూపాయల విలువైన రోడ్డు చెడిపోతున్న పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మంథనిలో మున్సిపల్ కమీషనర్ ఉన్నట్టా? లేనట్టా? అని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు మున్సిపల్ యంత్రాంగం లీకేజి పై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు..

# అక్రమ ఇసుక రవాణా నివారణకు పటిష్ట చర్యలు..

**పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి**

**ఐబీ అతిథి గృహం ఆధునీకరణ పనులు నెల రోజులలో పూర్తి చేయాలి**

**మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్. కోయ శ్రీ హర్ష.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలోని వెంకటాపూర్ ,అడవి సోమనపల్లి గ్రామాలలో



ఉన్న ఇసుక రీచ్ లను, మంథని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, పురపాలక శాఖ కార్యాలయాన్ని, డిప్యూటీ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖ కార్యాలయాన్ని, ఐబీ అతిథీ గృహాన్ని పరిశీలించారు. మండలంలోని ఇసుక రీచ్ ల వద్ద కట్టిన ట్రెంచ్ లను కలెక్టర్ పరిశీలించి అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయం ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం ఆధునికరణ కు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఐబి అతిథి గృహంలో రిన్నోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ పనులు నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద ప్రతిపాదించిన అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించారు. మంత్రి . సూచనల మేరకు మంథని పట్టణంలో నూతన పురపాలక కార్యాలయం, వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్, డంపింగ్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు డి.టి.సి.పి (డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ %ఀ% కంట్రీ ప్లానింగ్) నుంచి త్వరితగతిన సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రమా దేవి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమాన్ నాయక్, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐతా ప్రకాష్ రెడ్డిని ఘనంగా సన్మానించిన గోటికారి కిషన్ జి



మంథని ( ప్రశ్న న్యూస్) హైదరాబాద్లో తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి ని కలిసి వారికి శాలువాతో పాటు పూల మొక్కతో ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటిగర్ కిషన్ జి పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాలు తనిఖీలు



వాజేడు (ప్రశ్న న్యూస్) మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా, ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చీకుపల్లి వద్ద జాతీయ రహదారిపై విస్తృతంగా వాహనాలు తనిఖీల కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బందారి కుమార్ ఆధ్వర్యంలో, వచ్చే పోయే వాహనాలను నిశితంగా తనిఖీలు నిర్వహించి, అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని రాబట్టారు. వాజేడు సివిల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రుద్ర హరీష్ తనిఖీ ల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమిత సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవాలని, ప్రతి ఒక్కరు బండి కాగితాలు, లైసెన్సులు కలిగి ఉండాలని, ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ, రోడ్డు ప్రయాణ భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాజేడు సబ్ ఇన్స్పెక్టర్ రుద్ర హరీస్ వాజేడు పి.ఎస్. సివిల్ పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ పోలవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్



ప్రధమ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను పోలవరం జనసేన మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని, సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం అందిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని , విద్యార్థులు ఉన్నత విద్య శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలు కూడ ప్రైవేటు కళాశాలలకు ధీటుగా విద్యబోధన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులందరికి నోట్ పుస్తకాలు పంపిణీ చేసి ఉజ్వల భవిష్యత్తుకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రవేట్ కళాశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తు న్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లు చేరాలని కోరారు. ప్రతి దినము విద్యార్థులు కళాశాలకు హాజరుకావాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పసుపులేటి అనిల్, చెంచాని, ప్రసాద్, అశోక్, రాంప్రసాద్, సిద్ధన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ బేస్ స్కూల్లో ఫీజుల దోపిడీనీ అరికట్టాలి

**ఎమ్మిగనూరు :** పట్టణ పరిధిలో ఉన్న గుడ్ బేస్ స్కూల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం మరియు ఆజం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా విద్యార్థిసంఘం జిల్లా అధ్యక్షులు నరసన్న మరియు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుడ్ బేస్ స్కూల్ యాజమాన్యం ధనార్జనయ ధ్యేయంగా విద్యను వ్యాపారంగా కొనసాగిస్తూ వేలకు వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు

అదేవిధంగా పుస్తకాలను వ్యాపారం చేసుకుంటూ వేల రూపాయల దండుకుంటూ నారు అదేవిధంగా ఏసీ రూము పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నారని అదేవిధంగా సిబిఎస్ సిలబస్ పేరుతో ఫీజులు వసూలు చేయడం మరియు అర్హత లేని ఉపాధ్యాయులు విద్యాబాలన్ కొనసాగిస్తున్నారని వారు అన్నారు స్కూలు హైవే రోడ్డు కి యూ టర్న్ తీసుకునే సమీపానదగ్గర ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు అన్నారు కేవలం విద్యాధికారులకు ముడుపులు ఇస్తూ ఉండడంవల్ల విద్యాధికారి స్పందించడం లేదని తక్షణమే స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాసులు విజయ్ శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది

# బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం: ఏబీవీపీ సురేష్




గద్వాల(ప్రశ్న న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో విద్యరంగానికి కేవలం 7.5 శాతం నిధులు కేటాయించడం చాలా బాధాకరం అని ఏబీవీపీ గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు ఈ అరకొర బడ్జెట్ తో విద్యారంగం నిర్వీర్యం అవుతుందని పేర్కొన్నారు గత ప్రభుత్వం బీఆర్ఎస్ హయంలో కూడా విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని గుర్తుచేశారు కనీసం ఈ ప్రభుత్వం లోనైనా విద్యారంగం బలోపేతం అయితుందని అనుకుంటే పూర్తిగా అంధకారంలోకి నెట్టేసే విధంగా చాలీచాలని నిధులు కేటాయించడం ఈ ప్రభుత్వ ఒంటెద్దు పోకూడదు నిలువెత్తు నిదర్శనమన్నారు యూనివర్సిటీలను అభివృద్ధి చేస్తామని విద్యార్థులను మభ్యపెడుతూ ప్రభుత్వ రంగ యూనివర్సిటీలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ఈరోజు కార్పొరేట్ విద్యా వ్యవస్థలను ప్రోత్స హిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న యూనివర్సిటీలకు వీసీ లను నియమించలేని దుర్భాగ్యమైన పరిస్థితిలో నేడు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని వెంటనే యూనివర్సిటీ లకు వీసీ లను నియమించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని నియమించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించుకుని విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు లేని యెడల విద్యార్థి పరిషత్ ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో అశోక్ నరేష్ పాల్గొన్నారు

# బీసీ డిక్లరేషన్ ను అమలుపరచాలి

**- 42% రిజర్వేషన్లు పెంచి స్థానిక ఎన్నికలను నిర్వహించాలి**

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ల రంజిత్ కుమార్**




గద్వాలజిల్లా(ప్రశ్న న్యూస్) నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోబుధవారం జిల్లా చైర్మన్ గోంగళ్ళ రంజిత్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన జరిపి బీసీలకు స్థానిక ఎన్నికలలో 42 శాతానికి రిజర్వేషన్ పెంచి ఆరు నెలల లోపు అమలు చేస్తామని రాహుల్ గాంధీ స్వయానా బీసీ కమీషన్ ఆధారంగా బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని కామారెడ్డిలో ప్రకటించారని కానీ నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా కూడా దీని విషయమై ముందడుగు పడటం లేదని ఇచ్చిన హామీ ప్రకారం నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ కమీషన్ నివేదిక ఆధారంగా 42 శాతానికి బీసీలకు రిజర్వేషన్ పెంచిన పిమ్మటనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అలాగే నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారిపై విలువ ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన జరిపి స్థానిక ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ పెంచినట్లయితేనే మీమీద నమ్మకం ఉంటుందని లేని పక్షంలో బీసీలపై మీకున్న ఉన్న కపట ప్రేమ అర్థం అవుతుందని అన్నారు. అలాగే ఒకవేళ బీసీలకు 42% కనుక రిజర్వేషన్ పెంచినట్లయితే దాదాపు ఇరవై వేల మందికి పైగా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా నాయకులు వెంకట్రాములు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు మల్దకల్ మండల నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి మేయర్ ను కలిసిన కార్పొరేటర్ పుష్పనగేష్

**112 డివిజన్ లో పలు అభివృద్ధి పనుల నిధుల కొరకు వినతిపత్రం**



రామచంద్రాపురం (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రాపురం 112 డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని జిహెచ్ఎంసి బల్దియా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు రామచంద్రపురం డివిజన్ లో ఉన్న పలు ప్రధాన సమస్యల గురించి డివిజన్ అభివృద్ధి గురించి చర్చించిన అనంతరం మేయర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ రామచంద్రాపురం డివిజన్లో ఉన్న ఆదివారం మార్కెట్ బస్సు రోడ్డు వెడల్పు కొరకు,ఓల్డ్ రామచంద్రాపురంలో ఉన్న రాయసముద్రం చెరువు సుందరీకరణ కోసం,మీట్ మార్కెట్,మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కొరకు,హిందూ శ్మశానవాటికలో వసతుల కొరకు,డివిజన్ పరిధిలో ఉన్న పలు సీసీ రోడ్ ల నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా మేయర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు ఈ విషయంపై మేయర్ కూడా సానుకులంగా స్పందించారని,అధికారులతో చర్చించి బడ్జెట్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.వినతిపత్రంలో పొందు పరచిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తే డివిజన్ ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మేయర్ కు తెలియజేశామన్నారు.

# నేరల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

## – డీస్పీ సత్యనారాయణ





గద్వాల (ప్రశ్న న్యూస్) పట్టణంలో నేరాలు నియంత్రించేందుకు కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గద్వాల డిఎస్పీకే సత్యనారాయణ తెలిపారు. బుధవారం గద్వాల పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో 230 ఇళ్లల్లో సోదాలు జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా వంటి విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజాలు గ్రహించాలని అన్నారు.మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుంది, వారి రక్షణ కోసం షి టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారువాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చేక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీ లలో, గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి అయినా, అమ్మాయిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. అలగే సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దు అని, ఎవరైనా సైబర్ నేరాల కు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం పోక్సో కేసుల నమోదు, శిక్షలు , బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యాసనల గురించి, ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సిఐ భీమ్ కుమార్, పట్టణ ఎస్సై శ్రీనివాసులు, ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు, తదితర గద్వాల్ సర్కిల్ ఎస్సై లు , అర్ . ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ హెచ్ఏఎల్ మాజీ అధ్యక్షుడు రామారావు పదవీ విరమణ

**- ప్రధాన కార్యదర్శి కర్కనాగరాజు**



కూకట్ పల్లి, (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్.ఏ.ల్ ) ఐ.యన్.టి.యు.సి యూనియన్ మాజి అధ్యక్షులు రామారావు ఉద్యోగ విరమణ సందర్భంగా కర్క నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం హెచ్.ఏ.ల్ పరిశ్రమలో ఉద్యోగ విరమణ చేసిన హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యూనియన్ ( ఐ.యన్.టి.యు.సి) మాజి అధ్యక్షులు రామారావును శాలువాతో సత్కరించి పూలమాలతో పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఐ.యన్.టి.యు.సి యూనియన్ అడ్వైసర్ జి. గోపాల్, అధ్యక్షులు ఎండీ. సిబ్గాతుల్లాహ్, ప్రధాన కార్యదర్శి కర్కనాగరాజు, శ్రీకాంత్ యాదవ్, పోలేపల్లి శ్రీకాంత్, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఎంటర్ప్రైస్ అయిదవ అవార్డ్స్

**అవార్డులు అర్హులకు ఇవ్వడం సంతోషకరం:పి.శిరీష రెడ్డి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మెగా ఎంటర్ప్రైజెస్ స్వర్ణ నంది, కలకర్ సేవ రత్న అవార్డ్స్ కార్యక్రమమును పి.శిరీష రెడ్డి ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో ప్రముఖ రాజకీయ పారిశ్రామిక సినీ, టీవీ ప్రముఖ్య ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్,జెమినీ సురేష్ (ఫిల్మ్, యాంకర్), రుద్ర శ్రీనివాస్ (ఫిల్మ్ డైరెక్టర్ మరియు రుద్ర స్టూడియో



రుద్ర ఈవెంట్స్ యం.డి), భార్గవ్ (ఫిల్మ్ యాక్టర్, యాంకర్), అను ప్రసాద్ (హెల్త్ ఫిట్నెస్, మోటివేటర్), శ్యామ్ సుందర్ (ప్రెసిడెంట్ మల్లికార్జున్ అన్న సత్ర సంఘం (శ్రీశైలం)ముఖ్య అతిథిదులుగా విచ్చేసి వారి చేతుల మీదగా అవార్డ్స్ ను అందచేసి ఘన సన్మానంతో ఘనంగా సత్కరించడం జరిగింది.మెగా ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు శిరీష రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అనుకున్నట్లుగా అనుకున్న సమయంలో ఎంతో ఘనంగా మెగా ఎంటర్ప్రైస్ అయిదవ అవార్డ్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని పేర్కొన్నారు.ముఖ్య అతిథులందరికీ ఆమెకు సపోర్ట్ గా నిలిచిన వారందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలంటూ నిర్వాహకురాలు శిరీష రెడ్డి తెలిపారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు 22 మందిని తొలగించడం అన్యాయం

**- అధికారులకు తెలీకుండా అవినీతి విడ్డూరం**

**- ఏపీఓపై చర్యలు తీసుకోవాలి**

**- ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం**

**- సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల వెల్లడి**




నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ ) చిల్లకూరు మండలంలోని పంచాయతీలలో ఉపాధి గ్రామీణ హామీ పథకంలో పనిచేస్తున్న 22 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను సోషల్ ఆడిట్ పేరుతో తొలగించడం అన్యాయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ అన్నారు. బుధవారం గూడూరులోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023-24 సంవత్సరానికి సంబంధించి చేపట్టిన పనులపై నెల రోజులుగా చిల్లకూరు మండలంలో ఆడిట్ చేశారన్నారు. సుమారు 2.6 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు తేల్చారన్నారు. భారీగా చోటుచేసుకున్న అవినీతి అధికారులకు తెలియకుండా ఎలా జరిగి ఉంటుందని ప్రశ్నించారు. ఏపీఓపై చర్యలు తీసుకోకుండా కింది స్థాయి సిబ్బందిని తొలగించడం భావ్యం కాదన్నారు. ఈ విషయమై గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓను కలిసి వివరించనున్నట్లు తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ మాట్లాడుతూ ఆరు నెలలుగా అవినీతికి పాల్పడితే ఏపీఓ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చిల్లకూరు మండలంలోని 33 పంచాయతీలలో పంచాయతీకి లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు ఏపీఓ అవినీతికి పాల్పడ్డారన్నారు. సీపీఐ పార్టీగా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా పంచాయతీల సర్పంచులకు అనుకూలంగా ఉంటారన్నారు. వైసీపీకి అనుకూలంగా ఉన్నారని తొలగించడం దారుణమన్నారు. సోషల్ ఆడిట్ లో ఏపీఓ, పీడీలు హాజరుకావాల్సి ఉండగా టీడీపీ నాయకులే ఉన్నారని విమర్శించారు. తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను బేషరతుగా మళ్లీ విధుల్లోకి తీసుకోవాలన్నారు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం సరికాదన్నారు. ఈ విషయమై సీపీఐగా ఫీల్డ్ అసిస్టెంట్ల పక్షాన నిలబడి పోరాడుతామన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎంబేటి చంద్రయ్య మాట్లాడుతూ సోషల్ ఆడిట్ పేరుతో ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా 22 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం అన్యాయమన్నారు. ఈ విషయమై ఆర్డీఓ కార్యాలయం ఎదుట గురువారం చేపట్టనున్న కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, కే. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు డీసీపీ అవగాహన



బోయిన్ పల్లి (ప్రశ్న న్యూస్) బోయిన్ పల్లిలోని సెయింట్ ఆంద్రూస్ స్కూల్ లోని విద్యార్థులకు బోయిన్ పల్లి ఇన్ స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి ఆద్వర్యంలో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా నార్త్ జోన్ డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ వీడియో చూపిస్తూ డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు తెలిసీ, తెలియక అలవాటు పడి జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు, కుటుంబాలు ఎలా చిన్నాభిన్నమౌతుతున్నాయనే విషయాలపై, సైబర్ నేరాలపై అవగాహణ కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దని సూచించారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో 11వ, 12వ తరగతి విద్యార్థులు, బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శిశువుకు తల్లి పాలే శ్రీ రామ రక్ష



## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**పెద్దపల్లి** శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష అని, తల్లి పాల ప్రాముఖ్యత పై వారోత్సవాల కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు చేపట్టే కార్యక్రమాల ను జిల్లా సంక్షేమ శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా మన జిల్లాలో నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.మండల స్థాయిలో వైద్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ సంయుక్తంగా సమావేశం నిర్వహించి తల్లి పాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించు కోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నేటి నుండి ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరయ్యే విధంగా ముందస్తు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆగస్టు 2న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లలో పర్యటించి పుట్టిన బిడ్డలకు గంట లోపు అందించే ముర్రె పాల విశిష్టత వివరించాలని, ముర్రె పాలు బిడ్డ ఎదుగుదలకు రోగ నిరోధక శక్తి పెంచేందుకు దోహదపడు తుందని, ఈ అంశాన్ని విస్తృతంగా గర్భిణీ స్త్రీలకు తెలియజేయాలని అన్నారు. ఈ నెల 3 న అంగన్ వాడి కేంద్రాలలో అన్న సత్రాలను ఏర్పాటు చేసి పిల్లలు, గర్భిణీ స్త్రీలు అందించాల్సిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని, ఆగస్టు 5, 6 తేదిలలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఇండ్లకు వెళ్లి తల్లి పాల ప్రాముఖ్యత వివరించాలని, ఈ నెల 7న శివశక్తి మహిళా సంఘాలకు తల్లి పాల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల పై సమావేశం నిర్వహించాలని అన్నారు.

తల్లి పాల వారోత్సవాల కార్యక్రమా ల్లో మండల ప్రత్యేక అధికారులు పాల్గొనాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నీరు నిల్వ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేపట్టాలి

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**- మంథని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**మంథని** వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల మైదానాలలో నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆరెంద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవి సోమనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, వెంకటాపూర్ గ్రామంలోని జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల లను తనిఖీ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ,పాఠశాలలోని టాయిలెట్లు, భోజన శాల, కిచెన్ ఏరియా ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులను తనిఖీ చేసి ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల మైదానాలలో నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అడవి సోమనపల్లి పాఠశాలలో కాంపౌండ్ వాల్ గెట్ ఏర్పాటు చేయాలని, కోతుల సమస్య నివారణ కోసం వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆరెంజ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో కూలిపోయే స్థితిలో ఉన్న పాత ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఎంపీడీవో పూర్ణచందర్ రావు ,పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ కె నవీన్, అసిస్టెంట్ ఇంజనీర్ అనుదీప్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 5లోపు అన్నా క్యాంటీన్ల పనులు పూర్తి కావాల్సిందే...

**- వినాయకసాగర్ ను శుభ్రంగా ఉంచండి.**

**- కమిషనర్ నారపురెడ్డి మౌర్య**

**తిరుపతి :** తిరపతి నగరపాలక సంస్థ పరిధిలో పునః ప్రారంభానికి సిద్ధం చేస్తున్న అన్నా క్యాంటీన్ల పనులు ఆగస్ట్ 5 లోపు పూర్తి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం తెల్లవారుజామున రాజన్న పార్కు సమీపంలోని మస్టర్ గది వద్ద ఉద్యోగుల హాజరు నమోదును కమిషనర్ పరిశీలించారు. అందరూ టైం ప్రకారం విధులకు హాజరు కావాలని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్విమ్స్ కూడలి, న్యూ బాలాజీ కాలని, ముత్యాల రెడ్డి పల్లి, ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద గల అన్నా క్యాంటీన్ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ వద్ద గల 5 ఎం.ఎల్.డి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులు మురుగునీరు శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. అనంతరం వినాయక సాగర్ ను సందర్శించి వాకర్స్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 5 లోపు అన్నా క్యాంటీన్లు ప్రభుత్వం సూచనల మేరకు అన్ని హంగులతో సిద్ధం చేయాలని, ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదని ఆగస్టు 15వ తేది అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరగాలని ఇంజినీరింగ్ అధికారులను హెచ్చరించారు. నగరంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ లో మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సాగర్ లో పారిశుద్ధ్యం సరిగా లేదని వెంటనే శుభ్రం చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.ఈ లు మహేష్, శ్రావణి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా నివారణకు పటిష్ట చర్యలు

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి**

**- ఐబీ అతిథి గృహం ఆధునీకరణ పనులను నెల రోజులలో పూర్తి చేయాలి**

**- మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలోని వెంకటాపూర్ ,అడవి సోమనపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను, మంథని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, పురపాలక శాఖ కార్యాలయాన్ని, డిప్యూటీ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖ కార్యాలయాన్ని, ఐబీ అతిథీ గృహాన్ని పరిశీలించారు.మండలంలోని ఇసుక రీచ్ ల వద్ద కట్టిన ట్రెంచ్ లను కలెక్టర్ పరిశీలించి అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయం ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం ఆధునికరణ కు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు.ఐబి అతిథి గృహంలో రిన్నోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ పనులు నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ర్నాఖ్రస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద ప్రతిపాదించిన అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించారు.మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు మంథని పట్టణంలో నూతన పురపాలక కార్యాలయం, వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్, డంపింగ్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు డి.టి.సి.పి (డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ ఒ కంట్రీ ప్లానింగ్) నుంచి త్వరితగతిన సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రమా దేవి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమాన్ నాయక్, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ కొత్త చైర్పర్సన్గా ప్రీతి సూదన్

**హైదరాబాద్ : :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త చైర్పర్సన్గా ప్రీతి సుదాన్ను కేంద్రం నియమించింది. 1983 బ్యాచ్ ఆంధ్ర ప్రదేశ్ కేడర్కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రీతీ సుదాన్. సూదాన్ ఇంతకు ముందు ఐఖూంఅలో సభ్యురాలిగా ఉండేవాళ్లు. గతంలో ఆమె ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా పని చేశారు.

## మహేశ్ బ్యాంక్లో ఈడీ రైడ్స్

**హైదరాబాద్ :** హైదరబాద్లోని మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంక్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దా సోదాలు చేపట్టారు. బ్యాంకుకు సంబంధించిన ఆరు కీలక ప్రాంతాల్లో ఏక కాలంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహిస్తున్న ఇళ్లల్లో మహేష్ బ్యాంక్ చైర్మన్ రమేష్ కుమార్, ఎండీ పురుషోత్తం దాస్, సీఈవో, డైరెక్టర్ల ఇళ్లతో పాటు సోలిపురం వెంకట్ రెడ్డి ఇళ్లల్లోనూ ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ల మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంక్లో రూ.300 కోట్ల నిధుల గోల్ మాల్పై హైదరాబాద్ సిటీ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ విచారణ ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. అనర్హులకు రుణాలు ఇచ్చి.. హవాలా ద్వారా డబ్బులు మళ్లించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.మహేష్ కోఆపరేటివ్ బ్యాంక్ ఇతర రాష్ట్రాల్లోనూ సేవలు అందిస్తోంది. అయితే అయితే బ్యాంకులో రుణాల వ్యవహారం వివాదాస్పదమవుతోంది. కంపెనీలోని వాటాదారులు ఇతరులతో కుమ్మక్కయి... పెద్ద ఎత్తున రుణాలను అనర్హులకు ఇస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ లో కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేశారు. ఈ విషయంపై ఈడీ సమాచారం వెళ్లడంతో సోదాలు నిర్వహించారు. మహేష్ బ్యాంక్ వ్యవహారం మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంది. గతంలో ఆ సంస్థ సైబర్ సెక్యూరిటీని పట్టించుకోలేదు. ఈ కారణంగా సైబర్ దాడులు జరిగాయి. నైజీరియా నుంచి సైబర్ దాడులు జరిగి నడబ్బులు ట్రాన్స్ ఫర్ అయ్యాయి. ఆ సమయంలో హైదరాబాద్ సైబర్ పోలీసులు అసలు విషయం తేల్చేశారు. మహేశ్ బ్యాంక్ యాజమాన్యం సైబర్ సెక్యూరిటీపై నిర్లక్ష్యం చేసిందని, అందువల్లే సర్వర్ హ్యాక్ చేసి నగదు పెద్ద ఎత్తున ట్రాన్స్ ఫర్ జరిగిందని దర్యాప్తులో తేలింది. నైజీరియన్ హ్యాకర్లు మొదట బ్యాంకు ఉద్యోగులకు మెయిల్స్, మెస్సేజ్ లు పంపి తరువాత బ్యాంకు సర్వర్ లోకి చొరబడి పలు ఖాతాలకు కొల్లగొట్టిన నగదును ట్రాన్స్ ఫర్ చేశారు. హైదరాబాద్ సైబర్ పోలీసులు నేరుగా ఆర్బీఐ గవర్నర్ కే ఫిర్యాదు చేశారు. సైబర్ సెక్యూరిటీని పట్టించుకోని బ్యాంకు లైసెన్సును రద్దు చేయాలని సైతం ఆర్బీఐకి సూచించారు. అయితే చట్టపరంగా ఒక బ్యాంకు లైసెన్స్ రద్దు చేయడం సాధ్యం కాదని.. మహేశ్ బ్యాంకుకు ఆర్బీఐ భారీ జరిమానా విధించింది. బ్యాంకు నిర్లక్ష్యం కారణంగా డిపాజిటర్లు, ఖాతాదారుల వివరాలతో పాటు బ్యాంకు ఖాతా ఖాళీ అయ్యే అవకాశం ఉందని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని గట్టిగా మహేశ్ బ్యాంకు నిర్వాహకులను ఆర్బీఐ మందలించింది. ఆ తర్వాత ఇప్పుడు రుణాల స్కామ్ వెలుగు చూడటం సంచలనంగా మారింది. ఈడీ సోదాలు తర్వాత అసలు విషయం ప్రకటించే అవకాశం ఉంది.

## మెహబూబ్ మీద పోలీస్ కేసు...

**హైదరాబాద్ :** మెహబూబ్ దిల్ సే పేరుతో సోషల్ మీడియాలో ఈ యువకుడు పాపులర్. యూట్యూబ్ కోసం కొన్ని మ్యూజిక్ వీడియోలు చేశాడు. ఆ తర్వాత 'బిగ్ బాస్' రియాలిటీ షోకి రావడం వల్ల ఇంకాస్త ఎక్కువ మంది బుల్లితెర వీక్షకులకు తెలిశాడు. సాంగ్స్, గేమ్ షోస్, ఇంకా ఇంస్టాగ్రామ్ వల్ల మెహబూబ్ కాస్త గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పుడు అతడి మీద పోలీస్ కేసు నమోదు అయ్యింది. పూర్తి వివరాల్లోకి వెళితే...

### బర్త్ డేకి బుల్లితెర నటీనటులతో పార్టీ!

జూలై 29న మెహబూబ్ బర్త్ డే. ఈ సందర్భంగా టీవీ ఇండస్ట్రీలో తన క్లోజ్ ఫ్రెండ్స్ కొంత మందితో కలిసి పార్టీ చేసుకున్నారు. హైదరాబాద్ సిటీ పరిధిలోని మేడ్చల్ జిల్లాలో గల ఘట్ కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కంటైనర్ రిసార్టు బుక్ చేసుకున్నారు. అయితే, ఆ పార్టీ పోలీసు రికార్డుల్లోకి ఎక్కింది. మెహబూబ్ తీరు మీద పలు విమర్శలు వస్తున్నాయి.

### బర్త్ డే పార్టీనా? విచ్చలవిడి రేవ్ పార్టీనా?

మెహబూబ్ దిల్ సేతో పాటు అతని స్నేహితులు సోమవారం మిడ్ నైట్ ఏర్పాటు చేసుకున్న పార్టీ బర్త్ డే పార్టీ కాదని, అది రేవ్ పార్టీ అని ఆరోపణలు వస్తున్నాయి. పైకి పోలీసులు బర్త్ డే పార్టీ అని చెబుతున్నప్పటికీ... అక్కడ రేవ్ పార్టీ జరిగిందని కొందరు బలమైన ఆరోపణలు చేస్తున్నారు.

మెహబూబ్ షేక్ తో పాటు పార్టీ ఆర్గనైజర్ మీద కూడా పోలీసులు కేసు నమోదు చేశారని తెలిసింది. ఆ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి లేదట. పార్టీ నిర్వహించిన రిసార్టులో 10 లీటర్ల లిక్కర్ బాటిల్స్, ఐదు లీటర్ల బీర్ బాటిళ్లు లభించడంతో పలు విమర్శలకు, వివాదానికి కారణం అయ్యింది. బర్త్ డే పార్టీలో అంత మద్యం ఎందుకని కొందరు విమర్శలు చేస్తున్నారు.

### మెహబూబ్ బర్త్ డే పార్టీలో ఎవరెవరు పాల్గొన్నారు?

మెహబూబ్ దిల్ సేతో పాటు పలు వీడియోల్లో డ్యాన్స్ చేసిన అతని ఫ్రెండ్, ఢీ షో కంటెస్టెంట్ శ్వేతా నాయుడు, 'బిగ్ బాస్' ఫేమ్ గీతూ రాయల్, శ్రీ సత్యతో పాటు టీవీ నుంచి సినిమాలకు వచ్చి విజయాలు అందుకుంటున్న 'విరూపాక్ష' ఫేమ్ రవికృష్ణ సహా పలువురు ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ విమర్శల పట్ల మెహబూబ్ ఇంకా స్పందించలేదు.

# విజయనగరంలో చిట్టీల మోసం

**విజయనగరం :** విజయనగరం జిల్లాలో చిట్టీల పేరుతో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న కత్తెర వెంకటరావు అనే వ్యక్తి సుమారు వందమంది నుండి దాదాపు రెండున్నర కోట్ల రూపాయల వరకు కుచ్చుటోపీ పెట్టి రాత్రికి రాత్రే ఉడాయించాడు. చిట్టీల నిర్వాహకుడు వెంకటరావు గత కొన్ని ఏళ్లుగా కూలీలు, చిరు వ్యాపారులే లక్ష్యంగా ప్లాన్ చేసుకున్నాడు. వెంకటరావు మొదట్లో ఇంటింటికి తిరిగి వారికి కావలసిన సామానులను వాయిదాల పద్ధతిలో ఇస్తూ వ్యాపారం చేసేవాడు. అలా కొన్నాళ్ల తరువాత అతనికి పరిచయమైన కస్టమర్స్ తో చిట్టీల వ్యాపారం ప్రారంభించాడు.వాయిదాల పద్ధతిలో సామాన్లు తీసుకుంటున్న తన కస్టమర్లను చిట్టీల వైపు మళ్లించాడు. అలా మొదట పదిమందితో ప్రారంభమైన చిట్టీల వ్యాపారం సుమారు వంద మందికి పైగా చేరింది. మొదట్లో కొన్నాళ్లు తన వద్ద చిట్టీలు వేసిన కస్టమర్లకు మంచి లాభాలు ఇవ్వడంతో పాటు, సమయానికి డబ్బులు అందిస్తూ నిజాయితీపరుడిలా నటించాడు. చిట్టీలు కట్టే కస్టమర్స్ కు సైతం మంచి లాభాలే వచ్చాయి. అలా అతనిని నమ్మి కస్టమర్స్ కూడా పెరగడంతో తన అసలు రూపం బయటికి తీశాడు.

15 మంది సభ్యులు ఉండాల్సిన చిట్టీలో ఒకరికి తెలియకుండా ఒకరిని యాభై మంది వరకు సభ్యులను చేసేవాడు.ఎవరికి వారే పదిహేను మంది సభ్యులే అనుకున్నారు. వారిలో ఒకరికి ఒకరు పరిచయం కాకుండా జాగ్రత్తలు తీసుకునేవాడు. చిట్టీ పాట కూడా ఫోన్ కాన్ఫరెన్స్ లోనే పెట్టేవాడు. ఒకరి మొహం ఒకరికి తెలియక పోవడంతో చిట్టీ సభ్యుల మాదిరిగా వెంకట్రావు తన సొంత మనుషులతో అధిక లాభాలు వచ్చేలా పాడించి ఏ ఒక్కరికి చిట్టీ దక్కకుండా ప్లాన్ చేసుకున్నాడు. పెద్ద మొత్తంలో లాభాలు వస్తున్నాయనుకొని ఎవరికి వారే ఆనందంగా ఉండేవారు. ఈ క్రమంలోనే ఎవరైనా సభ్యులు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ నష్టానికి చిట్టీ పాడుకుంటే వారికి డబ్బులు ఇవ్వకుండా అధిక వడ్డీ ఇస్తానని నమ్మించి నిర్వాహకుడు వెంకట్రావే తీసుకునేవాడు.మరికొందరు సభ్యులు పాడుకోవడానికి ప్రయత్నిస్తే తన సొంత మనుషులతో అధిక లాభం వచ్చేలా రేటు పెంచి చిట్టీ వారికి రాకుండా చేసేవాడు. అలా అనేక రకాలుగా మోసాలకు పాల్పడ్డాడు. ఒకరికి ఒకరు పరిచయం లేకపోవడంతో భాదితులు ఎంత మంది ఉన్నారో? ఎవరికి డబ్బులు ఇస్తున్నారో? ఎవరికి డబ్బులు ఇవ్వలేదో? ఏ ఒక్కరికీ తెలియదు.

వీరిలో కొంతమంది అవసరానికి పాడుకున్న చిట్టీ డబ్బు ఎంత అడిగినా ఇవ్వకపోవడంతో చివరికి వెంకటరావును నిలదీశారు.దీంతో అసలు భాగోతం బయటపడుతుందని గమనించిన వెంకట్రావు ఈ నెల 18 రాత్రి ఇంట్లో సామానులు తీసుకొని, భార్యాపిల్లలతో పరారయ్యాడు. ఆ మరుసటి రోజు డబ్బు కోసం వెళ్లిన పలువురు కస్టమర్లు ఇంటికి తాళం వేసి ఉండటం చూసి ఖంగుతిన్నారు. తరువాత కొద్ది రోజులకు భాదితులంతా ఒక్కరొక్కరిగా బయటకు వచ్చి జరిగిన మోసం తెలుసుకొని లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులకు అందిన వివరాల ప్రకారం సుమారు వంద మందికి పైగానే భాదితుల వద్ద దాదాపు రెండున్నర కోట్ల వరకు కుచ్చుటోపీ పెట్టినట్లు తెలుస్తుంది. జరిగిన ఘటన పై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎస్పీ ఆకాంక్ష**

**జగిత్యాల :** :పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు..విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ లు ప్రభాకర్ రెడ్డి, హసన్ మహమ్మద్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు..బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు.అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(ఎఆర్) భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్, వేణు, పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి

**- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం :** ప్రభుత్వంలో నిధుల కొరత కారణంగా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రజలందరూ సహకరించాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పంచాయతీలు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, 14వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించడం గ్రామపంచాయతీల పాలిట శాపమైందన్నారు. పంచాయతీలో నిధులు లేక కనీస సౌకర్యాలు కల్పించలేక గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు దిష్టిబొమ్మలుగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాభివృద్ధికి ఎవరు ముందుకు వచ్చిన ప్రజలందరును భాగస్వాములను చేసి తాను కూడా భాగస్వామిని అవుతానని సొంత నిధులతో కొంతైనా అభివృద్ధి చేద్దామని తనకు సహకరించాలని ప్రజాప్రతినిధులను కోరారు. అధికారులందరూ కనీస అవసరాలు అయిన త్రాగునీరు, రోడ్లు వంటి అంశాలపై ముందు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ సమస్యలను వివరించగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను శాసనసభ్యుడునైన తర్వాత అందరూ మంత్రుల చుట్టూ తిరిగితే తాను మాత్రం అధికారుల చుట్టూ తిరిగి ఇప్పటికే 20 కోట్ల వరకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు. హౌసింగ్ అధికారులపై ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మండలంలో ఏర్పాటు చేసిన 26 లేఅవుట్లలో జగనన్న కాలనీల పేరుతో స్థలాలు అందించి కనీస సౌకర్యాలను కల్పించకుండా ఏం చేశారని ఆయన నిలదీశారు. అధికారులందరూ స్వలాభం చూసుకోకుండా పనిచేయాలంటే ఇక్కడ పని చేయవచ్చునని లేదంటే ఇక్కడి నుంచి వెళ్ళిపోవచ్చు అని అన్నారు. ఎస్ ఈ బి డిపార్ట్మెంట్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. గంజాయి విచ్చలవిడిగా లభ్యమవుతున్న నేపథ్యంలో కేసులు నమోదు చేసి చేతులు దులుపుపోకుండా పూర్తిస్థాయి విచారణ జరిపి అమ్మిన వారిని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ అలసత్వం వల్ల యువకుల ప్రాణాలు సైతం బలవుతున్నాయని దీనికి పెంటపాడు లో జరిగిన ప్రమాదమే ఉదాహరణగాచెప్పుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ,దాసరి హైమావతి, ఇన్చార్జి ఎమ్మార్వో యూ వెంకటేశ్వర్లు, ఎండిఓ బాలాజీ, జడ్పిటిసి ఉప్పులూరు వరలక్ష్మి, ఎంఈఓ ఎం శ్రీనివాస్ ఏవో పార్థసారథి, ఎలక్ట్రికల్ ఏఈ పెద్దరాజు,తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో వీధి కుక్కలు పట్టివేత



**పరవాడ** అనకాపల్లి జిల్లా మేజర్ పంచాయతీ పరవాడ గ్రామ పరిధిలో ఈ.ఓ.ఆర్.డి ఆదేశాల ప్రకారం గ్రామంలో వీధి కుక్కలను పట్టివేత కార్యక్రమం బుధవారం నుండి ప్రారంభించినట్లు పంచాయతీ కార్యదర్శి అచ్చుతరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వీధి కుక్కల సంచారం ఎక్కువగా ఉండడంతో ,ఈ విషయంపై గ్రామ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, గ్రామస్తులు సహకారంతో సత్వర చర్యలు చేపట్టామన్నారు.

గ్రామంలో రోడ్లపై తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న విధి కుక్కలు ప్రమాదకరంగా మారాయి అన్నారు., కుక్కలు విచ్చలవిడిగా రోడ్లమీద , పలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న విధి కుక్కలను బుధవారం నాడు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుకున్న కుక్కల్ని విశాఖపట్నంలో గల మారికవలస వద్ద ఉన్న శునకముల కూ.ని. ఫ్యామిలీ ప్లానింగ్.(స్టెయిలైజేషన్) శాస్త్ర విభాగమునకు తరలించడం అయినది తెలిపారు. ప్రజలు పినపం మేరకే విశాఖ నుండి ప్రత్యేక సిబ్బందిని తెప్పించినట్లు తెలిపారు.

గ్రామంలో 30 కుక్కలను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పరవాడ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# అనంతపురం:మారు వేషంలో ఏసీబీ అధికారులు

**- అనంతపురం మార్కెట్ యార్డులో ఏసీబీ సోదాలు**

**- ఎవరూ గుర్తుపట్టకుండా మారు వేషంలో వెళ్లారు**

భారీగా అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించారు.అనంతపురం మార్కెట్ యార్డ్.. ముగ్గురు వ్యక్తులు లుంగీ, పాత చొక్కా.. మెడలో తువ్వాలుతో లోపలికి వెళ్లారు. గొర్రెలు, ఎద్దులు కొనడానికి వచ్చారని అధికారులు భావించారు. కొద్దిసేపటికి అసలు విషయం బయటపడింది.. వచ్చింది ఏసీబీ అధికారులని తెలిసి అవాక్కయ్యారు. అవినీతి చేసేవారిని పట్టుకునేందుకు ఇలా మారు వేషంలో వెళ్లారని తేలింది. మార్కెట్ యార్డులో అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో.. యార్డులో జరుగుతున్న తతంగం మొత్తంపై ఆరా తీసి వారి ఆటకట్టించారు.

## సీఎం చంద్రబాబునాయుడు

# శ్రీశైలం పర్యటన

**- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**



**శ్రీశైలం** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలంలో ర్యటించనున్న సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సీఎం పర్యటించే ప్రదేశాలలో పర్యటించి తీసుకోవలసిన భద్రత చర్యల గురించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి శ్రీశైలం చేరుకున్నప్పటినుండి తిరిగి వెళ్లే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 1100 మంది పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.సుండిపెంట హెలిపాడ్ నుండి టెంపుల్ వరకు మరియు హెలిపాడ్ నుండి పవర్ ప్రాజెక్ట్ డ్యామ్ వరకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సుమారు 180 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తూ ఒక డీఎస్పీ స్థాయి అధికారితో పాటు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను నియమించారు..గ్రేహౌండ్స్ మరియు స్పెషల్ పార్టీ బలగాలతో శ్రీశైలం అడవులన్నింటిని జల్లెడ పట్టడం జరిగింది.

# గన్నేరువరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన.. పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి




**కరీంనగర్** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పిడిఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తాజంగిలో మ్యూజియం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

**అల్లూరి** స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. ఎస్ . దినేష్ కుమార్ ఆదేశించారు. చింతపల్లి మండలం తాజంగి వద్ద రూ. 35 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మ్యూజియం పనులను బుధవారం పరిశీలించారు. మ్యూజియం నిర్మాణ విధానాన్ని అధికారులు పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి 15 రోజులకి ఏ మేరకు పనులు పూర్తి చేస్తామో షెడ్యూల్ రూపొందించుకొని ఆ విధంగా పనులు పురోగతి సాధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలని చెప్పారు. మ్యూజియం నిర్మాణంలో పటిష్టమైన నాణ్యతల పాటించాలని చెప్పారు. అంతకుముందు బెన్నవారం వంతెనను పరిశీలించారు. వంతెన నిర్మాణానికి ఏ ఐ ఐ బి గ్రాంట్ కింద రూ. రెండు కోట్లు మంజూరు అయిందని చెప్పారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా వంతెన నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. త్వరితగతన నిర్మాణం చేపట్టి వేగంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డి వి ఆర్ ఎం రాజు, డి ఈ టీ. చాణక్యరావు, ఏ ఈ యాద కిషోర్, చింతపల్లి తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నా

# సింగరాయకొండలో ఉద్రిక్తత

**ఒంగోలు** ప్రకాశంజిల్లా సింగరాయకొండ మండలం వెంకటేశ్వర కాలనీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పని చేస్తున్న బాషాని వెంటనే సస్పెండ్ చేయాలంటూ కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వెంకటేశ్వరకాలనీకి చెందిన సుకన్య అనే మహిళపై మామ మాలకొండయ్య దాడి చేయగా, ఫిర్యాదు చేసేందుకు ఆ మహిళ పిఎస్ కు వెళ్ళింది.

అయితే అక్కడ ఏఎస్సై గా పనిచేస్తున్న బాషా మహిళ బంధువుల పట్ల దురుసుగా ప్రవర్తించంతో పాటు చేయి చేసుకోవడంతో ఈ ఆందోళన మొదలైంది. అకారణంగా తమను కొట్టిన ఏఎస్సై ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ మహిళా బంధువులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అవడంతో ఎస్సై శ్రీరామ్ ఆందోళనకారులు తో మాట్లాడి బాధిత మహిళకు న్యాయం చేస్తామని తరపు బంధువులు అరగంటకు పైగా ట్రాఫిక్ జామ్ అవగా ఎస్సై శ్రీరామ్ జోక్యం చేసుకుని బాధిత మహిళకు తగిన న్యాయం చేయడంతో పాటు ఏఎస్సై పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలపడంతో ఆందోళన సద్దుమణిగింది.

## నిండు కుండలా శ్రీశైలం..

# పది గేట్లు ఎత్తి నీటి విడుదల

**శ్రీశైలం** ఎగువ ప్రాంతాల నుంచి గంట గంటకు కృష్ణా వరద ప్రవాహం పెరుగుతుండడంతో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. దీంతో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయానికి శ్రీశైలం పది గేట్లను పది అడుగుల మేర పైకి ఎత్తి దిగువ సాగర్కు 2,75,700 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.జూరాల నుంచి 2,81,196 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 1,07,246 క్యూసెక్కులతో కలిపి 3,88,442 క్యూసెక్కుల నీరు శ్రీశైలంలోకి వచ్చి చేరుతున్నాయి. జలాశయ గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 207.4103 టీఎంసీలుగా నమోదైంది.తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో గడిచిన 24 గంటలలో 35,315 క్యూసెక్కుల నీటితో 18.437 మిలియన్ యూనిట్ విద్యుత్తు ఉత్పత్తిని, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 25,684 క్యూసెక్కుల నీటితో 15.201 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తిని చేస్తూ దిగువ సాగర్కు 60,999 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడుకు 20,917 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్కు 1600 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన కాప్రా తాసిల్దార్

**మేడ్చల్** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ చెరువు కు సంబంధించిన ఎఫ్టిఎల్ ల్యాండ్ కబ్జాకు గురవుతుందని స్థానికులు సమాచారం అందించడంతో, చెరువు వద్దకు కాప్రా తాసిల్దార్ సుచరిత వెళ్లారు. చెరువు ను పరిశీలించిన తరువాత అక్రమంగా నిర్మించిన మూడు నిర్మాణాలను తొలగించారు.మరొక అక్రమ నిర్మాణం ఉండగా అందులో ఓ కుటుంబం నివాసం ఉంటున్నారు, వారికి ఒకరోజు టైం ఇచ్చి రేపటిలోగా కాళి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ భూములలో కానీ చెరువు ఎఫ్టిఎల్ బఫర్ జోన్లలో ఎలాంటి అక్రమ నిర్మాణలు చేపట్టినా సహించేది లేదని ఎంతటి వారిపై అయినా క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాప్రా తాసిల్దార్ హెచ్చరించారు.

# గురువారం కందుకూరులో సీఎం రేవంత్ పర్యటన

**మహేశ్వరం** ఆగస్టు ఒకటో తేదీన కందుకూరు లో స్కిల్ యూనివర్సిటీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయబోతున్నట్టు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గనీ మహానగరంగా తీర్చిదిద్దబోతున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గం లోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని అన్నారు. నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఉద్యోగ అవకాశాలు ఆయా రంగాలలో త్వరగా పొందడానికి అవకాశం ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో కళాశాలలో,మెడికల్,ఎంటర్టైన్మెంట్ హాబ్స్,వివిధ సంస్థల కంపెనీలు వేర్పాటే లక్ష్యంగా పనిచేస్తానని లక్ష్మారెడ్డి తెలిపారు.

# 50 కిలోల గంజాయిని పట్టుకున్న మహేశ్వరం పోలీసులు

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం సరస్వతి గూడ గేట్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్, ముగ్గురు పరారీ వారివద్ద నుండి 50.42 కేజీల గంజాయి,నాలుగు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్న మహేశ్వరం పోలీసులు.. గంజాయి విలువ 13 లక్షలు. ఆంధ్రప్రదేశ్ నుండి ఏ1 చదల వాడ అనిల్, ఇతని పై ఇప్పటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లో 8 కేసులు నమోదయ్యాయి. ఏ2 గా అమ్మిరెడ్డి వెంకటలక్ష్మి లను ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు నిందితురాలి పై ఇప్పటికి ఆంధ్రప్రదేశ్ లో 4 కేసులు నమోదయ్యాయి. మరో ముగ్గురు పరారీ లో ఉన్నారని డిసీపీ సునీతా రెడ్డి తెలిపారు

# రాఘవేంద్ర హోటల్ చట్నీలో పురుగులు

సంగారెడ్డి జిల్లా బీరంగూడ లోని రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ లో దారుణం చోటు చేసుకుంది. టిఫిన్ చేద్దామని కుటుంబ సభ్యులతో టిఫిన్ సెంటర్ కు వెళ్తే చట్నీలో పురుగులు తిరుగుతూ కనిపించడంతో ఒక్కసారి షాక్ కు గురయ్యారు. గిరాకీ ఎక్కువవడంతో నాణ్యత కరువై కంపుగొడుతున్న టిఫిన్స్, చట్నీస్ హోటల్ లో కనిపించాయి. ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతూ రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ హోటల్ కు ఇండివిడ్యువల్ లైసెన్స్ లేదు, రాఘవేంద్ర టిఫిన్ సెంటర్స్ అన్నింటికి కలిపి ఒకే లైసెన్స్ ఉంది అది కూడా రెన్యూవల్ చేయకుండానే నడుపుతున్న వైనం ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో తేటతెల్లమైంది. ఇలాంటి హోటళ్లను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఇంటిమీద పడ్డ భారీ క్రేన్..తప్పిన ప్రమాదం

**రంగారెడ్డి** బండ్లగూడ జాగీర్ ఓం నగర్ కాలనీ లోని ఓ ఇంటి పై భారీ క్రేన్ విరిగి పడింది. ఆదే సమయంలో ఆ ఇంటి మిద్దె పై చంటి బిడ్డ తో వివాహిత వాకింగ్ చేస్తోంది. పెను ప్రమాదం తృటిలో తప్పింది. ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన మహళ కిందకు పరుగులు తీసింది. భారీ శబ్దానికి ఇంటి నుండి కాలనీ వాసులు బయటకు పరుగులు తీసారు. కాలనీ వాసులు వివాహిత ఇంటి వద్దకు చేరుకున్నారు.
బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పోరేషన్ ఓం నగర్ కాలనీ లో బహుళ అంతస్తుల భవనంకొనసాగుతున్నాయి. 24 గంటలు నిర్విరామంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కంస్ట్రక్షన్ ఇంచార్జ్ పై దాడికి కాలనీ వాసులు ప్రయత్నించారు. రంగ ప్రవేశం చేసిన రాజేంద్రనగర్ పోలీసులు దాడిని అడ్డుకున్నారు. తృటి లో ప్రాణాలతో నా బిడ్డ తో బయట పడ్డాం. బహుళ అంతస్తుల భవనం మొదలైనప్పటి నుండి పలు సమస్యలు. అధికారులకు లంచాలు ఇచ్చి 24 గంటలు పనులు కొనసాగిస్తున్నారని బాధితులు ఆరోపించారు. బహుళ అంతస్తుల భవనం ముందు నిరసనకు దిగారు. .

# కారు బీభత్సం.. ఇద్దరికి గాయాలు

**హైదరాబాద్** జూబ్లీహిల్స్ చెక్పోస్టు వద్ద అర్థరాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో బీటెక్ విద్యార్థి సాకేత్ రెడ్డి తన మిత్రుడితో కలిసి కారును డ్రైవింగ్ చేశాడు. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు నుంచి కృష్ణానగర్ వైపునకు వెళ్లే మార్గంలో కారు అదుపు తప్పింది. కారు ఫుట్ పాత్ పైకి చేరుకుని చెట్లతో పాటు.. అక్కడున్న టెలిఫోన్ స్థంభంపై కెక్కి అమాంతంగా కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవ్ చేస్తున్న సాకేత్ రెడ్డితో పాటు.. అతని మిత్రుడికి గాయాలయ్యాయి. కారులోపల ఇరుక్కుపోయిన ఇద్దర్నీ స్థానికులు బయటకు వెలికితీశారు. కారు డ్రైవర్ సాకేత్ రెడ్డికు పోలీసులు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించగా.. మద్యం మోతాదు 146 పాయింట్లుగా నమోదైంది. ప్రమాదంలో గాయపడ్డ ఇద్దర్నీ జూబ్లీహిల్స్ పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

# శ్రీవల్లి దేవసేనకు కురగాయాల అలంకారం

**అవనిగడ్డ** ఆషాడ కృత్తిక సందర్భంగా మోపిదేవి లో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం అందంగా ముస్తాబైయింది. ఆషాడ కృత్తిక సందర్భంగా స్వామివారిని అమ్మవార్లను వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు.

ఆషాడ మాసం కృత్తిక నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ చక్రధర్ రావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా స్వామివారి పుట్టలో పాలు పోసి స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు.

## రేవంత్ నన్నే ఎందుకు టార్గెట్ చేశారో

పడింది. ఈ సందర్భంగా సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో సబితా ఇంద్రారెడ్డి తీవ్ర మనస్తాపానికి గురై కంటతడి పెట్టుకున్నారు. అక్కలను నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందంటూ మహిళలను అవమానించే విధంగా సీఎం రేవంత్ మాట్లాడరని సబిత మండిపడ్డారు. సభలో ఏం జరిగిందో ప్రజలందరూ చూశారు. సీఎం అలా ఎందుకు మాట్లాడారో మాకు అర్థం కాలేదు. బడ్జెట్‌పై కేటీఆర్ ప్రతి అంశాన్ని కూలంకషంగా వివరించే ప్రయత్నం చేశారు. కేటీఆర్ ప్రసంగం నుంచి దృష్టి మళ్లించేందుకే సీఎం రేవంత్ ఆ వ్యాఖ్యలు చేశారన్నారు సబితా ఇంద్రారెడ్డి. 'నా గురించి, సునీత గురించి మాట్లాడుతూ పార్టీకి ఏదో మోసం చేశారని రేవంత్ చెప్పారు. మేం ఉన్న పార్టీలో నిబద్ధతతో పనిచేశాం. పార్టీ మారారంటున్న వాళ్లు ఏ పార్టీ నుంచి వచ్చారో ఆలోచించుకోవాలి. అక్కలను నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందంటున్నారు. ఆడబిడ్డలు ఎప్పుడైనా క్షేమం కోరతారు. నమ్ముకున్న వాళ్లకు ప్రాణమైనా ఇస్తాం కానీ.. మోసం చేయం. సబిత, సునీతకు జరిగిన అవమానం కాదిది యావత్ తెలంగాణలోని మహిళకు జరిగిన అవమానంగా భావిస్తున్నాం అని సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. గత 24 ఏళ్ల నుంచి ఆ అసెంబ్లీకి వస్తున్నా. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశా. ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఈరోజు ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవాన్ని తగ్గించే విధంగా రేవంత్ రెడ్డి వ్యవహరించారు. సీఎంకు మహిళలంటే గౌరవం లేదు. గౌరవం ఉంటే వెంటనే రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ నేతలు కూడా సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు.

## అక్కలను నమ్మొద్దు

పాలనలో ఒక్క మహిళకి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఆందోళన చేపట్టింది. సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. స్పీకర్ పదే పదే ఇది మంచి పద్ధతి కాదని చెబుతున్నప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు వినిపించుకోలేదు. ఇంతలో మంత్రి శ్రీధర్ బాబు కలుగుజేసుకొని ఎవరి పేర్లు చెప్పకుండానే కామెంట్స్ చేశారని వెనుకాల ఉన్న వాళ్లు అంటే సభ బయట కూడా ఉండేవాళ్లు కూడా కావచ్చని అన్నారు. అనవసరంగా మహిళా సభ్యులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రేపు పేపర్లలో పడాలనే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.తర్వాత మాట్లాడిన సీతక్క గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు ఓ వినతి పత్రం ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయించిన వారిపై వేటు వేసేలా చేయాలని అందులో విజ్ఞప్తి చేశారు. ఆ వినతి పత్రాన్ని అప్పట్లో కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే ద్వారా ఇప్పించారని సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. రేవంత్ రెడ్డితో మేము ఉన్నామని చెప్పి మోసం చేశారనే బాధతోనే అలా మాట్లాడారని అన్నారు. అందుకే కేటీఆర్‌కు సూచనలు చేశారని తెలిపారు. ఎమ్మెల్యేలను జాయిన్ చేసుకున్నప్పుడు వాళ్ల గొప్ప అదే ఇప్పుడు జరిగితే తప్పా అని ప్రశ్నించారు సీతక్క. కాంగ్రెస్‌లో మంత్రిపదవులు అనుభవించి ఆ పార్టీ విధివిధానాలు తెలిసి కూడా ఇప్పుడు విమర్శలు చేస్తుంటే చప్పట్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ఒక పార్టీలో ఉన్న తాము మంచీ, చెడుకు తమదే బాధ్యతగా ఒప్పుకున్నామని అన్నారు.ఇంతలో బీఆర్ఎస్ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి సభాపతి మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఆమె మాట్లాడుతు తనను టార్గెట్ ఎందుకు చేసుకున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఏ పార్టీ నుంచి వచ్చారని ప్రశ్నించారు. అక్కా అక్కా అంటూనే తనను ఎందుకు టార్గెట్ చేసుకున్నారో అర్థం కావడం లేదన్నారు. ఎంతో ప్రేమతో తాను అప్పుడు కాంగ్రెస్‌లోకి ఆహ్వానించామని అన్నారు. కచ్చితంగా మంచి ఉన్నత పదవులకు వెళ్తావని ఆశీర్వదించానని అన్నారు. అలాంటి నాపై ఎందుకు కక్ష తీర్చుకుంటున్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని ఏం ముంచామని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఆశాకిరణం అవుతావని ఆహ్వానించామో లేదో గుండెలపై చేయి వేసుకొని చెప్పాలన్నారు. అనంతరం మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి తమ వ్యక్తిగత సంభాషణలు బయట పెట్టారని దానికి కొనసాగింపుగా తాను కూడా కొన్ని విషయాలు వెల్లడిస్తారనని చెప్పారు. పార్టీకీ, తనకు భవిష్యత్ ఉంటుందని ఆమె చెప్పారని దాని తర్వాత జరిగిన ఘటనలు కూడా వివరించాల్సి ఉందన్నారు. తాను కొడంగల్‌లో ఓడిపోయిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయామని కాంగ్రెస్ అధినాయకత్వం చెప్పింది. దీంతో సబితా ఇంద్రారెడ్డి తనతో మాట్లాడుతూ మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయాలని సూచించారు. ఆ తర్వాత అధిష్ఠానం టికెట్ ఇచ్చిన తర్వాత సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. తమ్ముడిగా నన్ను పిలిచి ఎంపీగా పోటీ చేయమని చెప్పి కేసీఆర్ మాయమాటలకు పడిపోయి కాంగ్రెస్‌కు ద్రోహం చేసి మంత్రి పదవి కోసం వెళ్లిపోయారు అన్నారు. అది గుర్తుపెట్టుకొని వారి మాటలు నమ్మొద్దని కేటీఆర్‌కు చెప్పాను అన్నారు. ఇది నిజమా కాదా అనేది సబితా ఇంద్రారెడ్డి చెప్పాలని సవాల్ చేశారు. ఆమె పేరు తీసుకోకపోయనా ఆమెకు మాట్లాడే అవకాశం ఇచ్చారు అన్నారు.

## ప్రధాని మోదీపై కాంగ్రెస్ ప్రివిలేజ్ మోషన్

ప్రసంగంలోని కొన్ని భాగాలు తొలగించడం జరిగింది. ఇందులో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కులాన్ని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో కుల గణన చేయాలనే రాహుల్ గాంధీ డిమాండ్‌పై అనురాగ్ ఠాకూర్ లోక్‌సభలో సమాధానమిచ్చారు. మంగళవారం సభలో కులగణనపై రాహుల్ మాట్లాడుతుండగా అనురాగ్ ఠాకూర్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. అనంతరం అనురాగ్ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లుగా సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ తెలిపారు. కాగా అనురాగ్ ఠాకూర్ ప్రసంగాన్ని ప్రధాని మోదీ మెచ్చుకున్నారు. తప్పనిసరిగా వినాల్సిన ప్రసంగం అంటూ సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఇండియా కూటమి మురికి రాజకీయాలను బహిర్గతం చేస్తూ, వాస్తవాలను, హాస్యాన్ని కలగలిపి అనురాగ్ మాట్లాడారని మోదీ చెప్పుకొచ్చారు.

**ట్విట్టర్లో వీడియో షేర్ చేసిన మోదీ** సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ లో అనురాగ్ ఠాకూర్ స్టేట్‌మెంట్‌ను మోదీ షేర్ చేశారు. దాంట్లో నా యంగ్ అండ్ ఎనర్జిటిక్ సహోద్యోగి అనురాగ్ ఠాకూర్ చేసిన ఈ ప్రసంగాన్ని తప్పకుండా వినాలని ప్రధాని మోదీ రాశారు. ఇండియా కూటమి మురికి రాజకీయాలను బహిర్గతం చేస్తూ, వాస్తవాలను, హాస్యాన్ని కలగలిపి అనురాగ్ మాట్లాడారని మోదీ చెప్పుకొచ్చారు. అనురాగ్ ఠాకూర్ తనను అవమానించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. చరణ్‌జిత్ లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు చేసిన ఫిర్యాదులో, లోక్‌సభలో బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలను అభ్యంతరకరంగా గుర్తించి సభాపతి తొలగిస్తే ప్రధాని ఆ ప్రసంగాన్ని సోషల్ మీడియాలో మోదీ పోస్ట్ చేశారని చెప్పుకొచ్చారు.

**ఘాటుగా స్పందించిన జైరాం రమేష్** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, రాహుల్ గాంధీ మాట్లాడుతూ మీరు నన్ను దూషించవచ్చు , అవమానించవచ్చు, అయితే ఈ పార్లమెంటులో కుల జనాభా గణన బిల్లును ఖచ్చితంగా ఆమోదిస్తామనే విషయాన్ని మర్చిపోవద్దు. ఈ విషయంపై కాంగ్రెస్ నేత జైరాం రమేష్ కూడా ఘాటుగా స్పందించారు. ఆయన ప్రధాని మోదీపై ఎదురుదాడికి దిగారు. ప్రధాని చెబుతున్న ఈ ప్రసంగం చాలా అవమానకరమైనది. రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. దీన్ని షేర్ చేయడం ద్వారా ఆయన పార్లమెంటరీ ప్రత్యేక హక్కును ఉల్లంఘించడాన్ని ప్రోత్సహించారని జైరాం రమేష్ ఆరోపించారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తన కులం గురించి ఎంపీని, ప్రతిపక్ష నేతను అడగడం ద్వారా పార్లమెంటు చర్చ స్థాయిని మరింత దిగజార్చారని రమేష్ అన్నారు. విపక్షాల నిరసన నేపథ్యంలో స్పీకర్ జగదాంబిక పాల్ ప్రసంగంలోని ఆ భాగాలను తొలగిస్తామని ఎంపీలకు హామీ ఇచ్చారు. బుధవారం సభా కార్యక్రమాలు సజావుగా సాగకపోవడంతో అనురాగ్ ఠాకూర్ క్షమాపణలు చెప్పాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. దీనిపై కిరణ్ రిజిజు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

## భట్టి సీఎం అవ్వాలి

భట్టి విక్రమార్కకు ఆ అర్హత ఉందని కేటీఆర్ అన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందన్నారు. పదేళ్ల తర్వాత తెలంగాణ గురించి ప్రస్తావించే సందర్భంలో ముందు ఉన్న పరిస్థితులను కూడా మననం చేసుకోవాలని గత ప్రభుత్వం గతం గతం అంటూ పురావస్తు శాఖ తవ్వినట్టు తవ్వుతూనే ఉన్నారు అధికారం పార్టీపై మండిపడ్డారు. మాకు కూడా తప్పదు మేం కూడా తవ్వాలి. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారని చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్, కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్, భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్, పాలమూరు జలధారల్లో కేసీఆర్, సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్, గురుకుల బడిలో కేసీఆర్ ఉంటారన్నారు. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్, విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్, మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్, కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్, మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్, టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్, వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్, ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్, అమర దీపం ఆశయల్లో కేసీఆర్ అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చర్చ సమయంలో కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తామని తెలిపారు. ద్రవ్య వినిమయ బిల్లు సందర్భంగా రాజకీయ అంశాలు చర్చకు రావడంతో చర్చ పక్క దారి పట్టింది. రెండు సార్లు సభ వాయిదా పడిన తర్వాత మళ్లీ చర్చ జరగలేదు.

## 5 కొత్త పాలసీలు,
# 4 చోట్ల కొత్త క్లస్టర్లు

అన్నారు.మళ్లీ పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామిక అవసరాల కోసం తీసుకున్న భూములను కూడా ఇతర అవసరాలకు వినియోగించారని సీఎంకు అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల పట్టాల కోసం అంటూ తీసుకున్నారని అధికారులు తెలిపారు. పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు అవసరమైన స్థలం సేకరించి ఇవ్వాల్సి ఉన్నా...పరిశ్రమలకు ఇచ్చే స్థలాలు ఇచ్చారని వివరించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 66 శాతం ప్రోత్సాహకాలు చెల్లిస్తే వైసీపీ ప్రభుత్వంలో 34 శాతం మాత్రమే ఇచ్చారని అధికారులు వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిద్దామన్నారు. తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. 2014 -2019 కాలంలో 64 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తెస్తే 2019 -2024 మధ్య కేవలం 31 పార్కులు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఇలాంటి పరిణామాలతో పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడి దారులు నమ్మకం కోల్పోయారని సీఎం అన్నారు. నాడు ఒప్పందం చేసుకుని వైసీపీ ప్రభుత్వ విధానాలతో వెనక్కి వెళ్లిన వారితో మళ్లీ సంప్రదింపులు జరపాలని, అవసరం అయితే తాను కూడా వారితో మాట్లాడుతానని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎం అన్నారు. తద్వారా ఏడాది కాలంలో లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసి 1,36,260 మందికి ఉపాది కల్పించాలని అన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని సీఎం అదేశించారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా వివాదాల్లోకి నెట్టేసి నిర్వీర్యం చేసిందని సీఎం అన్నారు.

### 5 నూతన పాలసీలు

వచ్చే 100 రోజుల్లో కొత్తగా 5 పాలసీలు తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. నూతన ఇండస్ట్రీయల్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్, ఐటీ అండ్ క్లౌడ్ పాలసీ, టెక్స్ టైల్ పాలసీలు తీసుకురావాలని అన్నారు. అత్యుత్తమ పాలసీల ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ హబ్ గా చెయ్యాలనే లక్ష్యంతో పాలసీలు రూపొందించాలని అన్నారు. అదే విధంగా కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లష్టర్లపై ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర అనుమతులు పొందాలని సీఎం అన్నారు. కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండ లేదా పామూరులో కొత్త క్లష్టర్స్ ఏర్పాటు చేయాలని ఈ మేరకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆయా క్లష్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్ వేర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం అన్నారు. అలాగే కృష్ణపట్నం, నక్కపల్లి, ఒర్వకల్లు, కొప్పర్తి నోడ్స్ ప్రోగ్రెస్ పై చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్, రూ. 60 వేల కోట్లతో ఏర్పాటు అయ్యే ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రొజన్ హబ్, ప్రస్తుతం చర్చలు జరుపుతున్న బిపిసిఎల్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు.

## చిన్నారిపై హత్యాచారం కేసు

ఒడిగట్టాడు. ఈ కేసులో 2021లో నిందితుడికి రంగారెడ్డి కోర్టు ఉరిశిక్ష విధించింది. దీంతో ఈ తీర్పుపై దినేష్ హైకోర్టులో సవాల్ చేశాడు. అతడి పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కింది కోర్టు తీర్పును సమర్థించింది. దినేష్ కుమార్ కు ఉరిశిక్ష విధించడం సబబేనని బుధవారం (2024, జులై 31)హైకోర్టు కూడా అభిప్రాయపడింది.

### వివరాల్లోకి వెళితే

2017వ సంవత్సరంలో నాలుగున్నరేళ్ల చిన్నారిని చాక్లెట్ ఆశ చూపి ఎవరూ లేని ప్రదేశానికి తీసుకెళ్లి దినేష్ కుమార్ ధార్నే అనే దారుణానికి ఒడిగట్టాడు. అత్యాచారానికి పాల్పడి దారుణంగా హత్య చేశాడు. ఈ కేసులో దినేష్ కుమార్ ధార్నే(25)కు ఉరిశిక్ష విధిస్తూ రంగారెడ్డి కోర్టు 2021లో తీర్పు ఇచ్చింది. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలన రేపింది. బాలికపై పాశవికంగా ప్రవర్తించిన నిందితుడికి కఠిన శిక్ష పడాలన్న లక్ష్యంతో పోలీస్ అధికారులు తక్కువ సమయంలో సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో సమర్పించారు. అసాధారణ ఘటనగా పరిగణించిన కోర్టు వేగంగా విచారణ పూర్తిచేసి నేరస్థుడైన దినేష్‌కు మరణ శిక్షవిధిస్తూ తీర్పు చెప్పింది.

### చాక్లెట్ ఇస్తానని చెప్పి

అల్కాపురి టౌన్‌షిప్‌లోని ఆర్యమిత్ర కార్మిక శిబిరంలో ఒడిశాకు చెందిన భార్యభర్తలు పనిచేసేవారు. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాకు చెందిన దినేష్ అక్కడే సెంట్రింగ్ పనిచేసేవాడు. ఒడిశా దంపతులతో చనువుగా ఉండేవాడు. 2017.. డిసెంబరు 12న ఇంటి ముందు ఒంటరిగా ఆడుకుంటున్న వారి కుమార్తె(5)కు చాక్లెట్ల ఆశ చూపి అపహరించుకుపోయాడు. కార్మిక శిబిరానికి సమీపంలోని నిర్జన ప్రదేశంలోని పూల పొదల వద్దకు తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడు. పాపకు మెలుకువ వస్తే జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబుతుందనే భయంతో బండరాయితో మోది హత్య చేశాడు. పాప కన్పించడం లేదని తల్లిదండ్రులు, ఇరుగు పొరుగు వారు పరిసర ప్రాంతాల్లో వెదుకుతుండగా నిందితుడు అమాయకత్వం నటిస్తూ వారిని అనుసరించాడు.

### అమాయకుడిగా నటిస్తూ అంతం చేశాడు

అల్కాపురి టౌన్‌షిప్‌లోని ఆర్యమిత్ర లేబర్ క్యాంపులో ఒడిశాకు చెందిన భార్యభర్తలు పనిచేస్తుండేవారు. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాకు చెందిన దినేష్ కుమార్ అక్కడ సెంట్రింగ్ పనిచేస్తుండేవాడు. అతను ఒడిశాకు చెందిన దంపతులతో చనువుగా ఉండేవాడు. 2017 డిసెంబర్ 12న ఇంటి ముందు ఒంటరిగా ఆడుకుంటున్న వారి నాలుగున్నరేళ్ల చిన్నారికి చాక్లెట్లు ఇప్పిస్తానని చెప్పి ఎత్తుకెళ్లిపోయాడు. లేబర్ క్యాంపు సమీపంలోని నిర్జన ప్రాంతంలోని పూలపొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. మెలకువ వస్తే తన తండ్రికి విషయం చెబుతుందనే భయంతో బండరాయితో కొట్టి హతమార్చాడు. తల్లిదండ్రులు ఇరుగుపొరుగు వారు పరిసర ప్రాంతాల్లో వెతుకుతుండగా అమాయకుడిగా నటిస్తూ వాళ్లనే ఫాలో అయ్యాడు.

### నిందితుడిని పట్టించిన గునుగు పూలు

ఆ చిన్నారి చివరి సారిగా కలిసింది దినేష్‌నే అనే సమాచారంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడు వేసుకున్న బట్టలకు అంటుకున్న గునుగు పూలను గమనించి అతడే నేరం చేశాడని నిర్ధారణకు వచ్చారు. పోలీసులు తమదైన స్టైల్లో విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. అతడిపై కిడ్నాప్, అత్యాచారం, హత్యతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నేరస్థుడికి ఉరి శిక్ష విధించాలని అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి వాదించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కోర్టు నిందితుడు దినేష్‌కు ఉరిశిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ తుది తీర్పు ఇచ్చారు. దినేష్ కుమార్ హైకోర్టుకు అప్పీలు చేయగా తెలంగాణ హైకోర్టు కింద కోర్టు తీర్పును సమర్థించింది.

## రూటు మార్చిన జగన్

రోజు ఉదయం క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించే వారు. అదే తరహాలో జగన్ కొనసాగించాలని పార్టీలో పలువురు సీనియర్లు సూచించారు. కానీ, అమలు కాలేదు. అదే విధంగా వైఎస్సార్ తన పాలన పథకాల పైన ప్రజల్లోకి వెళ్లేందుకు రచ్చబండకు నిర్ణయించారు. ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తేనే హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.

### కేడర్ కోసం సమయం

జగన్ తాను అమలు చేసిన సంక్షేమ పథకాల పైన ప్రజల నుంచే ఫీడ్ బ్యాక్ తీసుకొనేందుకు రచ్చబండ నిర్వహిస్తానని అంతర్గత చర్చల్లో పేర్కొన్నారు. అయిదేళ్ల కాలంలో ఒక్కసారి రచ్చబండ నిర్వహించ లేదు. ఇక ఎమ్మెల్యేలు సైతం క్యాంపు కార్యాలయానికి వెళ్లినా సీఎంతో నేరుగా కలవాలంటే కష్టతరమైందని పలువురు ఫలితాల తరువాత చెబుతూ వస్తున్నారు. సీఎంగా మీడియా సమావేశాలు నిర్వహించని జగన్ ఇప్పుడు ఈ నెలన్నార కాలంలో అయిదు సార్లు మీడియా సమావేశాలు నిర్వహించారు. ఇంటర్వ్యూలు ఇస్తున్నారు.

### ప్రజలతో మమేకం

తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో జగన్ ప్రజలు, పార్టీ కేడర్, అభిమానులను కలిసేందుకు సమయం కేటాయించారు. పలువురు తాడేపల్లిలో జగన్ నివాసానికి చేరుకున్నారు. వారిని జగన్ పలకరించారు.

ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని జగన్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దు, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని వివరించారు. రానున్న కాలంలో ప్రతీ కార్యకర్తకు తనతో పాటు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని వైయస్ జగన్ గారు భరోసానిచ్చారు.

## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహా అధికార, విపక్ష నాయకులు హాజరయ్యారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన జిష్ణు దేవ్ వర్మకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు సీఎం రేవంత్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు. త్రిపురలో 1957 ఆగస్టు 15న జన్మించారు జిష్ణుదేవ్ వర్మ. త్రిపుర రెండో డిప్యూటీ సీఎంగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ గతంలో సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భారతీయ జనతా పార్టీలో చేరారు జిష్ణుదేవ్ వర్మ. తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులు కాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా రావడం విశేషం.

## కవితకు మళ్లీ నిరాశే

తదుపరి విచారణ ఆగస్టు 9కి వాయిదా వేసింది. గడువు ముగియడంతో ఈ ముగ్గురిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. మరోవైపు ఈడీ కేసు ఎమ్మెల్సీ కవితకు షాకిచ్చింది. ఈడీ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు పొడిగించింది. కోర్టు నిర్ణయంపై బీఆర్ఎస్ వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎమ్మెల్సీ కవితను ఈ ఏడాది మార్చి 16న ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ఎమ్మెల్సీ కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఈడీ కేసులో బుధవారం కవిత జ్యుడిషియల్ రిమాండ్ ముగియనుంది. దీంతో అధికారులు వర్చువల్‌గా ఆమెను కోర్టులో హాజరు పర్చారు. కేసు విచారణ కీలక దశలో ఉందని ఈ సమయంలో కవిత కస్టడీని పొడగించాలని ఈడీ తరుపు లాయర్లు కోర్టుకు విన్నవించారు. ఈడీ వాదనలతో ఏకీభవించిన కోర్టు కవితకు మరో రెండు వారాల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.

## ఏపీలో 96 మంది డీఎస్పీల బదిలీ

డీఎస్పీలంతా వైసీపీకి అనుకూలంగా పని చేసే వారినే నియమించారని వారు టీడీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారని ఆ పార్టీ క్యాడర్ ఆరోపిస్తూ వస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం మారినప్పటి నుండి డీఎస్పీ స్థాయి నుంచి కింది స్థాయి వరకూ బదిలీల కోసం ఎదురు చూస్తున్నారు. తమపై వేధింపులకు పాల్పడినవారికి పోస్టింగులు దక్కవద్దని పార్టీ నేతల ద్వారా పై స్థాయిలో ఒత్తిడి చేశారు. ఇటీవల పార్టీ నేతలపై రెండున్నర వేల కేసులు పెట్టారని టీడీపీ నేతలు తేల్చారు. ఆ కేసులు పెట్టిన వారు.. తప్పుడు కేసుల్లో ఇరికించిన డీఎస్పీలను పక్కన పెట్టినట్లుగా తెలుస్తోంది.

### గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వారికి కీలక పోస్టింగులు

డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయమని ఆదేశించిన వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. వీరంతా వివిధ పద్దతుల్లో పోస్టింగులు తెచ్చుకున్నారని గతంలో కొంత మంది సిన్సియర్ అధికారులకు అన్యాయం జరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పుడు అలాంటి వారందరికీ పోస్టింగులు దక్కినట్లుగా తెలుస్తోంది. గత ప్రభుత్వం సామాజికవర్గాల వారీగా లెక్కలు తీసుకుని కొన్ని సామాజిక వర్గాలను.. ఏళ్ల తరబడి వేకెన్సి రిజర్వ్ లో ఉంచుతూ వచ్చిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అలాంటి వారికి ఈ సారి ప్రాధాన్యం ఇచ్చినట్లగా చెబుతున్నారు.

### నిబంధనలు అతిక్రమించిన కొంత మంది డీఎస్పీలపై చర్యలు తీసుకునే చాన్స్

వైసీపీకి సేవలు చేసే క్రమంలో టీడీపీ నేతల్ని వేధించేందుకు కొంత మంది డీఎస్పీలు గీత దాటి మరీ వ్యవహరించారని వారిపై చర్యలు తీసుకునే అవకాశాలు కూడా ఉన్నట్లుగా చెబుతున్నారు. తాడిపత్రిలో డీఎస్పీగా పని చేసిన చైతన్య పై ఇరవై ఒక్క ప్రైవేటు కేసులు ఉన్నాయి. ఆయనపై అనేక మంది ఫిర్యాదులు చేశారు. అలాంటి అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పుడు డీఎస్పీలను బదిలీ చేయగా తర్వాత సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులను కూడా బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయి.

## నన్ను ఒంటరి చేసి అక్క అన్యాయం చేసింది

కేసులు ఉన్నాయని ఆ కేసుల చుట్టూ ఇంకా తిరుగుతున్నాని రేవంత్ రెడ్డి అన్నారు. కానీ, సునీత అక్క బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవి పొందారని.. తనపై కేసులు మాత్రం అలాగే ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లినందున వాళ్లపై మాత్రం కేసులు మాఫీ అయ్యాయని చెప్పారు. 2014లో సబితా ఇంద్రారెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ ఇవ్వలేదు. 2018లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు ఆమెకు టికెట్ ఇచ్చారు. కానీ, ఆ తర్వాత నన్ను కాంగ్రెస్ లో చేర్చి సబిత అక్క బీఆర్ఎస్ లోకి వెళ్లింది. తమ్ముడినైన నన్ను ఒంటరిని చేసి అక్క అన్యాయం చేసింది. నేను నా పొలిటికల్ అనుభవాలు మాత్రమే చెప్పాను. బాధ్యత తీసుకుంటానని చెప్పి నాకు టికెట్ ప్రకటించగానే సబిత అక్క బీఆర్ఎస్ లోకి వెళ్లింది. మరి ఇప్పుడు అక్కలకు అన్యాయం జరిగితే కేసీఆర్, హరీశ్ రావు ఎందుకు రాలేదు.సబితక్క ఆవేదన చూసి అయినా కేసీఆర్, హరీశ్ రావు సభకు రావాలి కదా? ఈ సభ చాలా ప్రజాస్వామ్య బద్ధంగా ఉంది. మాజీ సీఎం కేసీఆర్ కు అస్సలు బాధ్యత లేదు. అధికారం ఉంటే సభకు వస్తానంటారు లేదంటే రానని కేసీఆర్ అంటున్నారు. మరి కేటీఆర్, హరీశ్ రావు అసెంబ్లీలో సరిపోతారనుకుంటే కేసీఆర్ ఫ్లోర్ లీడర్ గా ఎందుకు? ఆయన్ను తొలగించవచ్చు కదా? మేం బీఆర్ఎస్ నేతలకు కావాల్సినంత సమయం ఇచ్చాం. అయినా తమకు మాట్లాడేందుకు సమయం ఇవ్వలేదని వారు నిరసన చేస్తున్నారు. హరీశ్ రావు గంటకు పైనే మాట్లాడారు. కేటీఆర్ కు కూడా మాట్లాడేందుకు చాలా సమయం ఇచ్చాం. ఇంత సమయాన్ని వారు కూడా మేం ప్రతిపక్షంలో ఉండగా మాకు ఇవ్వలేదు. ప్రభుత్వం అన్ని రకాల చర్చలకు రెడీగా ఉంది. చర్చకు ఇవ్వాల్సినంత సమయం ఎప్పుడో ఇచ్చాం. భవిష్యత్తులో శాసనసభ సభ్యత్వాలు కూడా రద్దు అవ్వొచ్చు. మా సంపత్, వెంకట్ రెడ్డిల సభ్యత్వం రద్దు కాలేదా? ఇంకా గతంలో నన్ను సభకే రానివ్వలేదు" అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారు.

## జీవిత, ప్రమాద బీమాపై జీఎస్టీ ఎత్తేయండి

### - నిర్మలా సీతారామన్‌కు గడ్కరీ రిక్వెస్ట్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 2024-25 వార్షిక బడ్జెట్‌పై అనేక వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జీవిత, వైద్య బీమా పథకాల ప్రీమియంలపై విధించిన జీఎస్టీని ఉప-సంహరించుకోవాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి, సీనియర్ బీజేపీ నేత నితిన్ గడ్కరీ అభ్యర్థించారు. ఈ మేరకు ఆయన.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఆర్థిక మంత్రికి ఈ లేఖ రాస్తున్నట్లు గడ్కరీ తెలిపారు.

'యూనియన్ లేవనెత్తిన ప్రధాన సమస్య జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ ఉపసంహరణకు సంబంధించింది.. జీవిత బీమా, వైద్య బీమా ప్రీమియంలు రెండింటిపై 18 శాతం జీఎస్టీ విధించారు జీవిత బీమా ప్రీమియంపై జీఎస్టీ విధించడం అనేది జీవితం అనిశ్చితిపై పన్ను విధించడం ప్రమాదవశాత్తూ ఏదైనా జరిగితే కుటుంబానికి కొంత రక్షణగా ఉండేందుకు చేసే జీవిత బీమా ప్రీమియంపై పన్ను విధించకూడదని యూనియన్ భావిస్తోంది అదేవిధంగా, సామాజికంగా అవసరమై వైద్య బీమా ప్రీమియంపై 18% జిఎస్టీ విధించడం ఈ విభాగం వ్యాపార వృద్ధికి నిరోధకంగా మారుతుంది పైన పేర్కొన్న విధంగా జీఎస్టీని ఉపసంహరించుకోవాలని వారు కోరారు.' అని నితిన్ గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు

. తనను కలిసిన యూనియన్ సభ్యులు జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలో ఐటీ మినహాయింపును అంశాన్ని కూడా లేవనెత్తారని ఆయన అన్నారు. 'పై అంశాలను దృష్టిలో ఉంచుకుని జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంపై విధించిన జీఎస్టీని ఉపసంహరించుకోవాలని మేము కోరుతున్నాం' అని సీతారామన్‌కు రాసిన లేఖలో కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. బడ్జెట్‌లో కేవలం రెండు రాష్ట్రాలకే ప్రాధాన్యత ఇచ్చారని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాగే, వేతన జీవులకు ఉపశమనం కలిగించే చర్యలు లేవని మండిపడుతున్నారు. ఈ సమయంలోనే గడ్కరీ లేఖ రాయడం ప్రాధ్యానత సంతరించుకుంది. ఇకపై బడ్జెట్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను నిర్మలా సీతారామన్ కొట్టిపారేశారు. అన్ని రాష్ట్రాలకు నిధులు కేటాయించామని, ఏది ఏ రాష్ట్రానికి అని పేరు పెట్టలేదని అన్నారు. అంతమాత్రాన బడ్జెట్ కేటాయింపులు చేయలేదని కాదని అన్నారు.

# విడుదలకు సిద్ధంగా
# రెండు భారీ సినిమాలు



## - 15న రానున్న డబుల్ ఇస్మార్ట్, మిస్టర్ బచ్చన్

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్', అలాగే హీరో రవితేజ- డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ రెండు మూవీలు ఆగస్టు 15న విడుదల కానున్నాయి. తాజాగా వీటికి సంబంధించిన అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోన్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లో మాస్ పాత్రలో కనిపించనున్న రామ్ పోతినేని.. క్లాసీ లుక్‌లో తన పాత్రకు డబ్బింగ్‌ను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 'మాస్ మ్యాడ్‌నెస్‌కు సిద్ధమా' అనే క్యాప్షన్ పెట్టారు. మరోవైపు 'మిస్టర్ బచ్చన్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు కథానాయిక భాగ్యశ్రీ బోర్సే వెల్లడించారు. ఆమెకు ఇది టాలీవుడ్‌లో తొలి సినిమా అయినప్పటికీ స్వయంగా తెలుగు నేర్చుకొని తానే డబ్బింగ్ చెప్పారని చిత్రబృందం తెలిపింది. దీంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్' విషయాకిస్తే.. పూరి-రామ్‌ల హిట్ కాంబోలో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఆ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే 'మిస్టర్ బచ్చన్' టీజర్, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. 'ప్రేక్షకుల్ని పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుంది చిత్రం' అని విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. యూట్యూబ్‌లోనూ భారీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.

## గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా డిసెంబర్‌లో ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ తమిళ దర్శకుడు జిగర్తాండ పేమ్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. తమన్ సంగీతం అందిస్తున్నాడు.



# బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం

## సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం




నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో తెలుగు చలన చిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశ వ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మీరూ చూసేయండి.




# రాజకీయాలకు దూరంగా ఉంటున్నా
## బడ్డీ ప్రమోషన్‌లో అలీ స్పష్టీకరణ

టాలీవుడ్‌లో కమెడియన్‌గా ఎంతో మంచి గుర్తింపు సంపాదించుకున్న వారిలో నటుడు అలీ ఒకరు. తన కామెడీ ద్వారా ప్రేక్షకులను నవ్వించి మెప్పించారు. అయితే ఈ నటుడు గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులు సినిమాలకు దూరంగా ఉండి వైసీపీలో చేరి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇక రాజకీయాల్లో ఉన్నప్పుడే తన ప్రాణ స్నేహితుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీదా కూడా విమర్శలు గుప్పించాడు. అలీ వైసీపీలో చేరినందుకు ఒకసారి పవన్ కళ్యాణ్ అలీ గురించి ఘాటుగా విమర్శలు గుప్పించగా.. అలీ అంతకు మించి స్వయంకృషితో నేను పైకొచ్చాను తప్ప నీలా చిరంజీవి వేసిన బాటలో రాలేదంటూ కౌంటరిచ్చారు. దీంతో ఇద్దరి మధ్య దూరం పెరిగిపోతూ వచ్చింది. అయితే ఏపీ ఎలక్షన్స్‌లో వైసీపీ ఓడిపోయిన అనంతరం అలీ రాజకీయలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు. ముఖ్యంగా మళ్లీ తనకు నచ్చిన ఫీల్డ్‌లో సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు. ఈ క్రమంలోనే ఆయన నటించిన బడ్డీ సినిమా విడుదలకు సిద్ధం అవుతుంది. అల్లు శీరిష్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ఆగష్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ నిర్వహించగా.. ఈ ఈవెంట్‌లో శీరిష్‌తో పాటు అలీ పాల్గోన్నాడు. ప్రస్తుతం పాలిటిక్స్‌లో మీ పోజిషన్ ఏంటి అని అడుగగా.. అలీ సమాధానమిస్తూ.. నేను ఇప్పుడు ఏ పోజిషన్‌లో లేను.. ప్రస్తుతం రాజకీయల నుంచి చాలా దూరంగా వచ్చాను. అటువైపు వెళ్లాలి అనుకోట్లేదు. అంటూ అలీ చెప్పుకోచ్చాడు.ఇక మూవీ గురించి మాట్లాడుతూ.. అల్లు శీరిష్ ఎప్పుడు తాను ఒక స్టార్ హీరో తమ్ముడని బిహేవ్ చేయలేదని. నాతో చాలా గౌరవంగా ఉండేవాడు. ఎప్పుడు బడ్డీ సినిమా గురించే మాట్లాడుకునేవాళ్లం. ఇది మా సెకండ్ కాంబినేషన్. ఈ మూవీ



# పాత్రికేయులు రాజకీయల్లోకి రావలసిందే

## ( హైదరాబాద్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకాగ్రీవ తీర్మానం)

- ప్రజల సమస్యలు మొదట గుర్తించేది జర్నలిస్టు లే
- జీరో బడ్జెట్ తో ఎన్నికలు జరిగితే నిజమైన నాయకులు వస్తారు
- ఇప్పుడు రాజకీయాలంటే వ్యాపారంగా మార్చేశారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అవినీతి, నేర రహిత నిస్వార్ధ సమాజం కోసం నిరంతరం కష్టపడే పాత్రికేయులు నేరుగా రాజకీయల్లోకి రావలసిన ఆవశ్యకత ఏర్పండిందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్, తెలుగు రాష్ట్ర సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ



సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పాత్రికేయుల రాజకీయ పార్టీ ఆవిర్భావం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జీరో బేస్ డ్ బడ్జెట్ పాలిటిక్స్, నవ సమాజ స్థాపన, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, నిరుద్యోగ యువత భవిష్యత్, అవినీతి - నేర రహిత, నిస్వార్ధ సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రముఖులు, మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జైళ్ల శాఖ రిటైర్డ్ ఐజి నర్సింహులు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిఎస్.రాములు, ఏడబ్ల్యూజేఏ జాతీయ అధ్యక్షుడు కె.కోటేశ్వర్‌రావు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరావు, ఏడబ్ల్యూజెఏ జాతీయ కో-ఆర్డినేటర్ బెలిదే హరినాథ్, ఏడబ్ల్యూజెఏ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు నామాల విశ్వేశ్వర రావు, ఏడబ్ల్యూజెఏ సలహాదారు గిరి రాజు, సామాజిక తెలంగాణ ఫ్రంట్ మహిళా నాయకురాలు, ఉద్యమకారిణి అరుణ, 'జీరో' బడ్జెట్ పాలిటిక్స్ మాధవ రెడ్డి, ఏడబ్ల్యూజెఏ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బిఎల్ఎన్ ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, ఏడబ్ల్యూజెఏ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి, చింతకాయల వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజనర్సింహ, వెంకటరమణ, రవి, టిజేఎస్ఎస్ సోషల్ మీడియా బాధ్యులు బాపట్ల కృష్ణ మోహన్, రవికుమార్, శ్రీనివాస్, బ్రహ్మం పలువురు సీనియర్ పాత్రికేయులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సామాన్య ప్రజలు తమ అభిప్రాయాలను పంపటానికి ఉచిత అంతర్జాలాన్ని అతిథులు ఆవిష్కరించారు.

# ఆమ్మో.. రాఘవేంద్ర టిఫిన్స్

## - ఇక్కడ తింటే ఆరోగ్యానికి హానికరం ,ప్రాణంతకం

- అపరిశుభ్రంగా కిచెన్, చట్నీలో పురుగుల దర్శనం
- ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో విస్తుపోయే నిజాలు






హైదరాబాద్(ప్రశ్న న్యూస్): బయట చాలా టిఫిన్ సెంటర్లలో నాసిరకంగా ఆహార పదార్థాలు తయారు చేస్తూ పురుగుల నిండిన పిండి, పాడైపోయిన నూనెలతో టిఫిన్లు తయారు చేస్తున్నారు అవి తింటే మన ఆరోగ్యం హరి అందులో భాగంగా రాఘవేంద్ర టిఫిన్స్ లో తినడం ఆరోగ్యానికి పూర్తిగా హానికరం, ప్రాణాంతకం అన్నట్లుగా మారింది పరిస్థితి. మంగళవారం జరిగిన సంఘటన చూసినవారు నిజమే అంటున్నారు. బీరంగూడా కమాన్ నుండి కిష్టారెడ్డి పేట వైపు వెళ్లే మార్గంలో నవ్య చౌరస్తా సమీపంలో ఉన్న రాఘవేంద్ర టిఫిన్స్ లో మంగళవారం ఉదయం ఒక వ్యక్తి వడ పార్సిల్ తీసుకుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి టిఫిన్ చేద్దామని టిఫిన్ పార్సిల్ విప్పగా అందులో పురుగులు దర్శనమిచ్చాయి. కంగు తిన్న ఆ వ్యక్తి పార్సిల్ పట్టుకొని నేరుగా రాఘవేంద్ర టిఫిన్స్ కు చేరుకొని కౌంటర్లో ఉన్న వ్యక్తికి జరిగిన విషయాన్ని తెలియపరచగా అతను తనతో చాలా దురుసుగా ప్రవర్తిస్తూ సమాధానం చెప్పాడని కొనుగోలు చేసిన వ్యక్తి తెలిపాడు. అనంతరం అతడు చేసిన ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం సాయంత్రం రాఘవేంద్ర టిఫిన్స్ లో తనిఖీలు నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న కిచెన్ చూసి నిర్వాహకులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మండిపడ్డారు నిలువ చేసిన పదార్థాలను వంటకాలను ల్యాబ్ టెస్టుల నిమిత్తం ప్యాక్ చేసి సీలు వేసి తీసుకెళ్లారు. సేకరించిన శాంపిల్స్ పరిశీలించిన తర్వాత వచ్చిన రిపోర్టు ఆధారంగా ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హొటల్ పై తదుపరి చర్యలు తీసుకుంటామని హొటల్ పరిశీలనకు వచ్చిన ఫుడ్ సేఫ్టీ ఫ్లయింగ్ స్క్వాడ్ హైదరాబాదుకు చెందిన అధికారిణి తెలిపారు. ప్రజారోగ్యాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కలుషిత ఆహారాన్ని అందిస్తున్న హొటల్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఇలాంటి పరిణామాలు జరిగినప్పుడు హొటల్ ను శాశ్వతంగా సీజ్ చేసి మరోసారి హొటల్ నడపకుండా లైసెన్సు రద్దు చేయాలని స్థానికుల డిమాండ్ చేశారు.

# ఉప్పల్ భగయత్‌లో యదేచ్ఛగా భారీ షెడ్ల నిర్మాణం

## - ఫిర్యాదు చేసిన పట్టించుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు
## - అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలపై కమిషనర్ మౌనం ఎందుకు.?

**ఆర్ కె. (ప్రశ్నన్యూస్ బ్యూరో)**

అవినీతి అక్రమాలకు నిలయంగా ఉప్పల్ సర్కిల్ మారింది. ఉప్పల్ భగవత్ లో నిబంధలను ఉల్లంఘించి భారీ అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు.ప్రజా ప్రతినిధుల అండ చూసుకొని ప్రభుత్వ అధికారుల ఆదేశాలను కూడా అక్రమ షెడ్, అక్రమ నిర్మాణ దారులు యదేచ్ఛగా నిర్మించడం చూస్తుంటే స్థానిక రాజకీయ నాయకుల హస్తం ఉందని అందుకోసమే అధికారులు కూడా మామూళ్లు తీసుకొని మౌనంగా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. షెడ్ల నిర్మాణాలకు ఏలాంటి అనుమతులు లేకుండానే అధికారులకు లంచాలు ఇచ్చి భారీ షెడ్లను నిర్మిస్తున్నారు. ఇలా వెలుస్తున్న భారీ షడ్లను అధికారులు చూసి చూడనట్లు వ్యహరించడం జరుగుతుందని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ షెడ్లను ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో కూల్చకుండా తూతూ మంత్రంగా కూల్చివేసి లంచాలను ఎరగా వేస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి .ఇలా చేయడం అక్రమ షెడ్ల పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఉప్పల్ సర్కిల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు అండగా ఉంటూ షెడ్ల నిర్మాణాలకు వత్తసు పలుకుతున్నారనే ఆరొపనలున్నాయి. ఉప్పల్ సర్కిల్ పరిధిలో కూల్చివేసిన షెడ్లు, భవనాలు కూడా యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్నాయి అంటే అధికారులు అమ్ముడుపోతున్నారా.? సిబ్బంది అమ్ముడుపోతున్నారా.? అర్థం



కాని పరిస్థితి నెలకొన్నది. ఉప్పల్ భాగయత్ పరిధిలో పలు కాలనీల్లో వెలుస్తోన్న అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పొయింది

. తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఏలాంటి పొంతన లేకుండా అడ్డగొలు నిర్మాణాలు చేపడుతున్నారు. కూల్చివేతలు తూతూ మంత్రంగా చేసి మరుసటి రోజు నుండే అక్రమ నిర్మాణాలను చేయించడం ఉప్పల్ సర్కిల్లో అధికారులకు వెన్నతో పెట్టిన విద్య. ఈ భారీ అక్రమ షెడ్ నిర్మాణం పై కమిషనర్ స్పందించాలని లేనిపక్షంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బారీ షెడ్లు, అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కొరుతున్నారు.

# రాజీనామా చేసి వెళ్లిపోతా

## - అసెంబ్లీలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం మాటల యుద్ధానికి దిగుతున్నారు. విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణాస్త్రాలను సంధించుకుంటోన్నారు. గతాన్ని తవ్వి తీస్తోన్నారు. ఒకరి పరిపాలనలోని లోపాలను మరొకరు బయటికి తీస్తోన్నారు. ఈ క్రమంలో- భారత్ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో సంచలన ప్రకటన చేశారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నిరుద్యోగులు, ఉద్యోగాల కల్పన విషయంలో ఛాలెంజ్ చేశారాయన. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగాల కల్పన అంశంపై కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది నెలల కాలంలో కొత్తగా ఒక్క ఉద్యోగం అయినా కల్పించిందా? అంటూ అధికార పక్షాన్ని నిలదీశారు. ఎన్నికల ప్రచార సమయంలో నిరుద్యోగులకు ఎన్నో హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ఒక్కటి కూడా అమలు చేయలేకపోతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు కేటీఆర్. అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడిన తరువాత తామిద్దరం కలిసి అశోక్ నగర్ వెళ్దామని, ఎలాంటి భద్రత లేకుండా ఓ సామన్య పౌరుల్లా అక్కడికి వెళ్లి నిరుద్యోగులతో మాట్లాడదామని ఆహ్వానించారు. అశోక్ నగర్‌లో వివిధ కోర్సులు, కాంపిటీటివ్ పరీక్షల కోసం సిద్ధపడుతున్న ఏ నిరుద్యోగి అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగం కల్పించినట్లు చెబితే- తాను అక్కడికక్కడే తన పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతానని కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఒక్క ఉద్యోగం ఇప్పించినట్టు తేలితే చాలని తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఒక్క ఉద్యోగం ఇప్పించినట్లు తేలినా రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కకు లక్షమందితో సిటీ సెంట్రల్ లైబ్రరీలో పౌర సన్మానం చేయిస్తానని, దీనికి అయ్యే ఖర్చును బీఆర్ఎస్ భరిస్తుందని కేటీఆర్ అన్నారు.

# మహిళలు చిన్నారుల భద్రత కోసం రూ.13,412 కోట్లు ఖర్చు

## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి




**ఢిల్లీ (ప్రశ్న న్యూస్):** పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నకు వివరాలు వెల్లడించిన మంత్రి సంజయ్.దేశంలోని మహిళల భద్రత కోసం వివిధ పథకాలు, కార్యక్రమాల కింద రూ.13,412 కోట్లు ఖర్చు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మహిళా భద్రతా పథకాల కింద మహిళలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను నిర్వహించే పరిశోధకులతోపాటు ప్రాసిక్యూటర్ల సామర్థ్యం పెంపొందించేందుకు శిక్షణ ఇచ్చే నిబంధన ఉందా? ఏయే కార్యక్రమాలు అమలు చేస్తున్నారంటూ ఎంపీ నీరజ్ శేఖర్ అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ బదులిచ్చారు. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు హోం మంత్రి ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఆ వివరాలను సభలో వివరించారు. అవేమిటంటే.ఇంటర్ ఆపరేబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం కోసం రూ.3375 కోట్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ కోసం రూ.531.24 కోట్లు, స్కీం ఫర్ మోడర్నైజేషన్ ఆఫ్ ఫోరెన్సిక్ కోసం రూ.280 కోట్లు, జైళ్ల ఆధునీకరణ కోసం రూ.950 కోట్లు, రాష్ట్ర సైన్స్ ఫోరెన్సిక్ లాబరేటరీల పటిష్టత కోసం రూ.106.75 కోట్లు, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీలు, ఫోరెన్సిక్ డేటా సెంటర్, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీల ఆధునీకరణకు రూ.354.25 కోట్లు, సేఫ్ సిటీ ప్రాజెక్ట్ కోసం రూ.2840 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.అట్లాగే శిక్షణ, సామర్థ్యం పెంపు కోసం రూ.76.5 కోట్లు, పేద ఖైదీల కోసం రూ.60 కోట్లు, మానవ అక్రమ రవాణా నిరోధక యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, యూనిట్ కోసం రూ.113.76 కోట్లు, మహిళా హెల్ప్ డెస్కుల కోసం రూ.164.2 కోట్లు, చండీఘడ్ లో డీఎన్ఏ ల్యాబ్ ఏర్పాటు కోసం రూ.42.84 కోట్లు, మహిళలు, చిన్నారులపై సైబర్ నేరాల నియంత్రణ కోసం రూ.224.76 కోట్లు, సెంట్రల్ విక్టిమ్ కాంపోజిషన్ ఫండ్ కోసం రూ.200 కోట్లు, దిల్లీ పోలీస్ స్కీం ఫర్ ప్రొవైడింగ్ ఫెసిలిటీ ఆఫ్ సోషల్ వర్కర్స్ , కౌన్సిలర్స్, న్యూ బిల్డింగ్ ఫర్ విమెన్ సెంట్రిక్ ఫెసిలిటీస్ ఫర్ స్పెషల్ నీడ్స్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ కోసం రూ.38.8 కోట్లు, నేషనల్ ఫోరెన్సిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ మెంట్ స్కీం కోసం రూ.2254 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. మొత్తంగా రూ.13,412 కోట్లు మన అమ్మలు, అక్కలు, చెల్లెళ్లు, బిడ్డల కోసం ఖర్చు పెడుతున్నట్లు వివరించారు.

# యూపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

## - నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన చైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. 2025, ఏప్రిల్ 29వ తేదీ వరకు లేకుంటే.. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం యూపీఎస్సీ సభ్యురాలిగా ఆమె కొనసాగుతున్నారు. ఆగస్ట్ 1వ తేదీన గురువారం ఆమె యూపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు యూపీఎస్సీ చైర్మన్‌గా ఉన్న మనోజ్ సోని.. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త యూపీఎస్సీ చైర్మన్ నియామకం అనివార్యమైంది. ఇటీవల వరకు యూపీఎస్సీ చైర్మన్‌గా గుజరాత్‌కు చెందిన మనోజ్ సోని ఉన్నారు. 2029 ఏడాది చివర వరకు ఆయన ఆ పదవిలో కొనసాగవలసి ఉంది. కానీ వ్యక్తిగత కారణాలతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఆ కొద్ది రోజుల ముందే.. మహారాష్ట్రలోని పుణె ట్రైయినీ కలెక్టర్ పూజా ఖేద్కర్ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. దానితోపాటు ఆమె దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ పదవికి ఎంపికయ్యారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. సరిగ్గా అలాంటి వేళ యూపీఎస్సీ చైర్మన్ పదవికి మనోజ్ సోని రాజీనామా చేశారు. దీంతో ఆయన రాజీనామా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పూజా ఖేద్కర్ అంశానికి మనోజ్ సోని రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని ఇప్పటికే కేంద్రం స్పష్టత ఇచ్చింది. అదీకాక మనోజ్ సోని.. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. 1983, బ్యాచ్ ఐఏఎస్ అధికారి.. ప్రీతి సుదాన్. ఇక ప్రీతి సుదాన్ భర్త రణదీప్ సుదాన్ సైతం ఐఏఎస్ అధికారే. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్‌లు. ఉమ్మడి ఏపీలోని వివిధ జిల్లాలకు వీరిద్దరు కలెక్టర్లుగా పని చేసిన విషయం విదితమే.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588